నవతెలంగాణ
నమ్మిన తెలుగు దినపత్రిక
1
మెదక్
శుక్రవారం | 30 ఆగస్టు 2024 | www.navatelangana.com

ఎస్సీ, ఎస్టీ బీసీ వెల్ఫేర్ అధికారులతో ఎమ్మెల్యే అడ్వైజరీ మీటింగ్



నవతెలంగాణ-సదాశివపేట

సంగారెడ్డి నియోజకవర్గంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టల్స్‌లో నూతన అడ్మిషన్ ప్రక్రియ సందర్భంగా హాస్టల్ అడ్వైజరీ మీటింగ్‌ను సదాశివపేట ఎమ్మెల్యే చింత ప్రభాకర్ క్యాంపు ఆఫీస్ లో గురువారం నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యేను ఎస్సీ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్ అధికారులు శాలువాతో సన్మానించి బొకేతో సత్కరించారు. హాస్టల్లోని సమస్యలను, హాస్టల్ బిల్డింగ్ రిపేర్లను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. కాగా వాటికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. 2024-25 సంవత్సరానికి ఎస్సీ, ఎస్టీ బీసీ హాస్టల్స్ లో నూతన అడ్మిషన్ ప్రక్రియ గురించి ఏజెండాను ప్రవేశ పెట్టారు.

సెంట్రల్ జైలును సందర్శించిన జతీయ న్యాయ సేవాధికార సంస్థ



నవతెలంగాణ-కంది

మండల కేంద్రంలోని సెంట్రల్ జైలును జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వ ర్యంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మెన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి భవాని చంద్ర ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి రమేష్ గురువారం సందర్శించారు. జైలు ఆవరణంలో ఉన్న పరిసరాలను, గదులను పరిశీలించారు. ఖైదీలకు ఇబ్బందుల గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. ఖైదీలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని జైలు సూపరింటెండెంట్‌కు పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జైలు సూపరింటెండెంట్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

రేషన్ కార్డుల.. పరేషాన్

- అన్నింటికీ అదే ఆధారం
- 2918 నుంచి జారీ కాని వైనం
- ఇప్పటికే దరఖాస్తు చేసిన లక్షలాది కుటుంబాలు
- ఉన్న కార్డుల్లో నమోదుకాని పుట్టిన పిల్లలు, కోడళ్ల పేర్లు
- ఉమ్మడి జిల్లాలో 3.5 లక్షల దరఖాస్తులు పెండింగ్
- ఏలాంటి ఆదేశాలు రాలేదు: డీఎస్ఓ



● అదిగో కార్డు అంటే ఇదిగో రేషన్ అన్నట్లుగా ఉంది పాలకుల తీరు. దారిద్ర్యరేఖకు దిగువన జీవిస్తున్న పేదలందరికీ రేషన్‌కార్డుల్ని జారీ చేస్తామని చెప్పి హామీ ఇవ్వడం తప్ప ఆచరణలో ఇచ్చిందిలేదు. గత ప్రభుత్వం సైతం ఐదేళ్ల పాటు అదిగో ఇదిగో అంటూ ఊరించింది. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం కూడా ఎనిమిది నెల్ల నుంచి ఇస్తాం ఇస్తాం అంటూనే ఉంది తప్ప కార్యాచరణకు పూనుకోవడంలేదు. జాతాగా సీఎం రేవంత్‌రెడ్డి త్వరలోనే రేషన్‌కార్డుల్ని మంజూరు చేస్తామని ప్రకటించడంతో పేదల్లో ఆశలు పెరిగాయి. పదేళ్లకు పైగా కొత్తగా పేర్లు నమోదు చేసే ప్రక్రియ జగరలేదు. కొత్త కార్డుల మంజూరు కాకపోవడంతో లక్షలాది కుటుంబాలు ఎదురు చూస్తున్నాయి. తెల్ల రేషన్‌కార్డు వల్ల కేవలం రేషన్ సరుకులు పొందడమే కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల్ని ఎంపిక చేయడం, ఇతర పథకాల్లో అవకాశాలు కావాలంటే తెల్లరేషన్‌కార్డు తప్పని సరిగా ఉండాలనే నిబంధన కొనసాగుతుంది. దీంతో రేషన్‌కార్డుల్లేని పేదలంతా ఏలాంటి లబ్ధిపొందలేకపోతున్నారు.

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా ప్రజా పాలన కింద తెల్ల రేషన్‌కార్డుల్లేని పేదలు పెద్ద ఎత్తున దరఖాస్తు చేశారు. ప్రజా పాలన దరఖాస్తు ప్రొఫార్మలో కొత్త తెల్లరేషన్‌కార్డు మంజూరు, కొత్త పేర్ల నమోదుకు సంబంధించిన కాలం పెట్టలేదు. దీంతో ప్రజా పాలన కార్యక్రమంలో పేదలు పెద్ద ఎత్తున ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో తెల్లకాగితంపై రేషన్‌కార్డుల కోసం దరఖాస్తుల్ని స్వీకరించారు. అంతకు ముందు కూడా మీ సేవా కేంద్రాల ద్వారా రేషన్‌కార్డు, కొత్తపేర్ల నమోదు కోసం కూడా దరఖాస్తుల్ని స్వీకరించారు. వివిధ దశల్లో దరఖాస్తు చేసుకోవడం తప్ప ఒక్క సారిగా కూడా రేషన్‌కార్డుల్ని మంజూరు చేయలేదు. 2018 సంవత్సరంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఐదేళ్ల పాటు రేషన్‌కార్డులు మంజూరు చేస్తామంటూ అప్పటి ప్రభుత్వం అనేక సార్లు ప్రకటనలు చేసింది. మీ సేవల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని చెప్పింది. అయినా కానీ..! కార్డుల్ని మంజూరు చేయలేదు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కార్డుల్లేని పేదలందరికీ రేషన్‌కార్డుల్ని జారీ చేస్తామని హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తున్నా ఇంత వరకు ఒక్కరికి కూడా రేషన్‌కార్డు ఇవ్వలేదు. పైగా ప్రజా పాలనలో స్వీకరించిన దరఖాస్తుల్లో 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500 గ్యాస్ వంటి పథకాల్ని అమలు చేసిన ప్రభుత్వం కొత్త రేషన్‌కార్డుల్ని మాత్రం మంజూరు చేయలేదు.

అన్నింటికీ రేషన్‌కార్డే

పేదల సంక్షేమం కోసం అమలు చేసే పథకాలన్నింటికీ తెల్ల రేషన్‌కార్డు తప్పని సరి చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పలు పథకాల్లో లబ్దిదారుల్ని ఎంపిక చేసే విషయంలో పేదలకే అవకాశం కల్పించడం కోసం తెల్లరేషన్‌కార్డు ప్రామాణికంగా తీసుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత కరెంట్, రూ.500లకే గ్యాస్ వంటి పథకాల్లో అర్హుల్ని గుర్తించడం కోసం తెల్లరేషన్‌కార్డు తప్పని సరి చేశారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల మంజూరులోనూ తెల్లరేషన్‌కార్డు ఉన్న వాళ్లే అర్హులని చెబుతున్నారు. అలాగే విద్యార్థుల చదువులు, ఉపకార వేతనాల విషయంలో ఆదాయ [illegible] రూ.2500 ఆర్థిక సాయం అందించడం కోసం కూడా తెల్లరేషన్‌కార్డులు ఉండి తీరాలంటున్నారు. ఇటీవల రూ.2 లక్షల రుణమాఫీ పథకంలోనూ తెల్లరేషన్‌కార్డును లింక్ పెట్టారు. తెల్లరేషన్‌కార్డు లేకపోవడంతో లక్షలాది మంది రైతులకు రుణాలు మంజూరు కాలేదు. దీంతో రైతులంతా రోడ్లెక్కి ఆందోళనలు చేస్తుండడంతో ప్రభుత్వం దిగొచ్చి ఇంటింటికీ తిరిగి విచారణ చేస్తుంది.

ప్రజా పాలన దరఖాస్తుల కట్టలు

తెల్ల రేషన్‌కార్డుల కోసం ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో లక్షలాది కుటుంబాలు దరఖాస్తు చేశాయి. సుమారు ఐదు లక్షల దరకాస్తుల వరకు తెల్ల రేషన్‌కార్డుల కోసం వచ్చాయి. వీటిల్లో అర్హులెవ్వరనేది గుర్తించి అర్హులైన కుటుంబాలకు కార్డుల్ని మంజూరు చేయాలి. పదేళ్లుగా తెల్ల రేషన్‌కార్డుల్లో కొత్తగా పేర్లను నమోదు చేయడంలేదు. 2014 నుంచి ఇప్పటి వరకు పదేళ్లుగా పాత రేషన్‌కార్డుల్లో కొత్తగా పేర్లు నమోదు చేసే అవకాశం ఇవ్వలేదు. పదేళ్ల కాలంలో అనేక మంది పిల్లలు పుట్టి పెద్ద అవుతున్నారు. పదేళ్ల వయసు పిల్లల పేర్లు ఇంత వరకు రేషన్‌కార్డులో నమోదు కాలేదు. దీంతో చదువులు, ఇతర పథకాల ద్వారా లబ్ధిపొందేందుకు వీల్లేకుండా పోయింది. అలాగే పదేళ్ల నుంచి పెళ్లిళ్ల అయిన ఆడవాళ్లు అత్తవారి ఇంట్లో స్థిరపడ్డారు. అంతకు ముందు అమ్మగారి ఇంట్లో రేషన్‌కార్డుల్లో పేరు ఉన్నవాళ్లు అత్తవారింట్లో పేరు నమోదు కోసం దరఖాస్తు చేసుకున్నారు. అలాంటి వాళ్ల పేర్లను అమ్మగారి ఇంట్లో తొలగించారు. కానీ..! అత్తవారి ఇంట్లోని రేషన్‌కార్డుల్లో పేర్లు చేర్చలేదు. పైగా వాళ్లకు సైతం ఇద్దరు ముగ్గురు పిల్లలు పుట్టి వేరు కాపురం చేస్తున్నారు. విడిపోయిన కుటుంబాలకు కూడా కొత్త రేషన్‌కార్డుల్లేకపోవడంతో ప్రభుత్వాలు అమలు చేసే పథకాలు పొందలేకపోతున్నారు.

ప్రభుత్వ మార్గదర్శకాలు రావాలి

తర్వాత ఐదేళ్ల పాటు రేషన్‌[illegible] అప్పటి ప్రభుత్వం అనేక [illegible] రంలోకి వచ్చి ఏడాది కావస్తున్నా ఇంత వరకు ఒక్కరికి కూడా రేషన్‌కార్డు

అంతర్గాం గ్రామానికి బస్సు సౌకర్యం

హామీ నెరవేర్చిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు



నవతెలంగాణ-సిర్గాపూర్

మండల పరిధిలోని అంతర్గాం గ్రామానికి బస్సు సౌకర్యాన్ని కల్పిస్తానని గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రస్తుత ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవ రెడ్డి హామీ ఇచ్చారు. హామీ ప్రకారం.. అంతర్గాం నుంచి పిట్లం వరకు బస్సు సౌకర్యాన్ని కల్పించి.. గురువారం ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే బస్ టిక్కెట్ తీసుకుని కొద్ది దూరం ప్రయాణించారు. హామీ ప్రకారం బస్సు సౌకర్య కల్పించిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరణ్ గజేంద్ర భారతి మహారాజ్, గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కూచిపూడిలో స్నిద్ధ శ్రీకి వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో గుర్తింపు



నవతెలంగాణ-జోగిపేట

జోగిపేట పట్టణంలోని సాయి కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో ఒకటవ తరగతి చదువుతున్న చిన్నారి స్నిద్ధ శ్రీ కి కూచిపూడి నృత్యంలో వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో గుర్తింపు లభించింది. ఇటీవల సంగారెడ్డిలో జరిగిన అంతర్జాతీయ స్థాయి కూచిపూడి నృత్యంలో వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో గుర్తింపు పొందడంతో వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ సంస్థ భారత ప్రతినిధి బింగి నరేందర్‌గౌడ్, రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు తోపాజి అనంత కిషన్, నాట్య గురువు జ్యోతి కులకర్ణి చేతుల మీదుగా అవార్డ్స్, ప్రశంసా పత్రం అందుకున్నారు. తమ పాఠశాల విద్యార్థిని గుర్తింపు సాధించడం పట్ల పాఠశాల కారస్పాండెంట్ ఎస్.నాగరాజు అభినందనలు తెలిపారు. నటరాజ స్ఫూర్తి డ్యాన్స్ అకాడమీ (కూచిపూడి) నాట్య గురువు జ్యోతి కులకర్ణి శిక్షణలో 131 మంది విద్యార్థులతో కలిసి నిరంతరాయంగా 9.5 నిమిషాల పలుకే బంగారమాయేనా అనే రామదాసు కీర్తనతో శ్రీరామచంద్రునికి నృత్యార్చన చేసి వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం దక్కించుకున్నారన్నారు. పాఠశాలకు గుర్తింపు తెచ్చిన చిన్నారికి అభినందనలు తెలియజేశారు.

ఉద్యోగ ఉపాధ్యాయులకు పీఆర్సీ ప్రకటించాలి



నవతెలంగాణ-మునిపల్లి

రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉద్యోగ ఉపాధ్యాయులకు పిఆర్సిని ప్రకటించాలని టీపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ సోమశేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. టీపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం సభ్యత్వ కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కౌన్సిలర్ సోమశేఖర్ మండల అధ్యక్షుడు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి గోపాల్, పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని, పిఆర్సిని ప్రకటించాలని, డి.ఎస్.పి ఫలితాలను విడుదల చేసి ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో మునిపల్లి మండల శాఖ బాధ్యులు లక్ష్మణ్,గోపాల్ జిల్లా కౌన్సిలర్ గూడెపు గోవర్ధన్ సభ్యులు నవీన్ కుమార్,ముజఫర్ అలీ , సయ్యద్ అమినొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం



నవతెలంగాణ-న్యాల్ కల్

రేజింతల్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో తెలుగు భాష దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. తెలుగు భాష ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు ఉపాధ్యాయులు చక్కగా వివరించారు. విద్యాబోధనకు తెలుగు భాష తప్పక అవసరమని తెలిపారు. అనంతరం ఆటలపోటీలు, రంగోలి నిర్వహించారు . ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సఫియా సుల్తానా విద్యార్థులు పాల్గొన్నారు

రుణమాఫీ జరగని వారు దరఖాస్తు చేసుకోవాలి



నవతెలంగాణ-హత్నూర

రెండు లక్షల లోపు రుణాలు ఉన్నా మాఫీ జరగకుంటే.. మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని ఏవో శ్రీనివాస్‌రావు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రుణమాఫీపై రైతులకు అవగాహన కల్పించడంతోపాటు రైతు బ్యాంకు ఖాతా వివరాలు తెలపడం జరుగుతుందన్నారు. స్క్రీన్ మీద వివరాలు రైతుల తమ ఫోన్‌లో ఫోటోలు తీసుకునే వెసులుబాటు కల్పిస్తున్నామ న్నారు. రుణమాఫీ జరగని ప్రతీ రైతు తమ తమ పట్టా పాస్ బుక్స్, ఆధార్‌కార్డు తీసుకొని రైతు వేదిక వద్దకు రావాలని సూచించారు. ఇప్పటివరకు 168 దరఖాస్తులు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తీర్ణ అధికారిమహేందర్, మనిషా రైతులు పాల్గొన్నారు.

హైడ్రా ఏర్పాటుపై చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి హర్షం



నవతెలంగాణ-గుమ్మడిదల

రాష్ట్రంలో గొలుసు కట్టు చెరువులు, కుంటల పరిరక్షణ కోసం ఏర్పాటు చేసిన హైడ్రా.. కబ్జాకు గురైన నిర్మాణాలను కూల్చివేయడం హర్షించదగ్గ విషయమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి హయంలో చెరువులు కుంటల పరిరక్షణ కోసం హైడ్రా కమిటీని ఏర్పాటు చేసి.. కబ్జాకు గురైన వాటిని ఎక్కడికక్కడ కూల్చివేస్తున్న హైడ్రా కమిటీ చైర్మెన్, సభ్యులకు అభినందనలు తెలిపారు. కబ్జాకు పాల్పడిన రియల్టర్స్ పై కఠిన చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని కోరారు. చాలామంది వివిధ పార్టీల నాయకులు అక్రమాలకు పాల్పడి వాటిని కాపాడుకోవడానికి ఏపార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో చేరడం ఆనవాయితీ అవుతున్నదన్నారు. అలాంటి రాజకీయ నాయకులకు తగిన గుణపాఠం వచ్చేలా పరిణామాలు ఉండాలన్నారు. రాష్ట్రంలో గొలుసుకట్టు చెరువులు, కుంటలను పరిరక్షించుకోవాలని అప్పుడే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు. ప్రతిపక్ష పాత్ర పోషిస్తూ పాలకపక్షం మంచి పనులు చేసినప్పుడు మానవత కోణంలో ఆలోచించి అభినందించాలన్నారు. తీసుకున్నటువంటి నిర్ణయం మంచిదేనని అది కేవలం ప్రతిపక్షపు నాయకుల ఫామ్ హౌస్‌లు, గెస్ట్ హౌస్ లు, కూల్చడమే కాకుండా పాలకపక్ష నాయకులు అక్రమంగా నిర్మించుకున్న ఫామ్‌హౌజ్‌లు, గెస్ట్‌హౌస్‌లను కూడా కూల్చి వేయాలని సూచించారు.

బీజేపీ సభ్యత్వ నమోదు



నవతెలంగాణ-గుమ్మడిదల

బీజేపీ మండల కార్యాలయంలో పలుగు గోవర్ధన్ రెడ్డి అధ్యక్షతనసభ్యత్వ నమోదు కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఉపాధ్యక్షులు వంగేటి ప్రతాపరెడ్డి హాజరై.. బిజెపి సభ్యత్వ నమోదు సమావేశం నిర్వహించి మండలంలోని అన్ని గ్రామాలలో బిజెపి కార్యకర్తలతో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యద ర్శులు రాంరెడ్డి, భాస్కర్ గౌడ్, మాజీ మండల అధ్యక్షులు రాజిరెడ్డి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేట మున్సిపల్ కమిషనర్‌గా ఆశ్రిత్ కుమార్ !

నవ తెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట మున్సిపల్ కమిషనర్‌గా కల్వకుర్తిలో పనిచేస్తున్న మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ సిద్దిపేటకు బదిలీపై వస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం సిద్దిపేట మున్సిపల్ కమిషనర్‌గా మున్సిపల్ ఇంజనీరింగ్ డి ఈ ప్రేరణ బాధ్యత నిర్వహిస్తున్నారు. పూర్తిస్థాయి బాధ్యతలతో ఆశ్రిత్ కుమార్ బదిలీపై వస్తున్నట్లు తెలిసింది.

సీఐటీయూతోనే కార్మికులకు రక్షణ

- చారిత్రాత్మక ఒప్పందాలు
- తోషిబాలో భారీ మెజర్టీతో గెలిపించండి
- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జేమల్లికార్జున్



నవతెలంగాణ-పటాన్‌చెరు

సీఐటీయూతోనే కార్మికులకు పూర్తి రక్షణ ఉంటుందని ఆ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జే.మల్లికార్జున్ అన్నారు. మండలంలోని ఇస్నాపూర్ చౌరస్తాలో గల శివరంజని ఫంక్షన్ హాల్‌లో గురువారం జరిగిన తోషిబా కార్మికుల జనరల్ బాడీ సమావేశంలో యూనియన్ అధ్యక్షులు, సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జే.మల్లికార్జున్ మాట్లాడుతూ.. కార్మికుల రక్షణ సీఐటీయూ ద్వారానే సాధ్యమవుతుం దన్నారు. కార్మిక చట్టాలు అమలు చేయడం ఒక సీఐటీ యూకే సాధ్యమన్నారు. సెప్టెంబర్ 11న తోషిబా పరిశ్రవ ఎలో ఎన్నికల్లో చుక్క గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్మికుల పక్షాన నిలబడుతు అనేక పరిశ్రమలలో చారిత్మకమైన వేతన ఒప్పందలు సీఐటీయూకే సాధ్యమవుతున్నాయన్నారు. సీఐటీయూ ఉంటేనే అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు.ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే రాజయ్య, పి పాండురంగా రెడ్డి, యూనియన్ సెక్రెటరీ అనంతరావు, సినర్జీ నాయకులు శాంతారావు, శ్రీనివాసరెడ్డి, తిరుపతి, శ్రీధర్, శ్రీనివాస్ ,బంగార్ రాజు, లోకేష్, వెంకటేశ్వరరావు, యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ వైరు తెగిపడి ఎద్దు మృత్యువాత

రైతుకు, మరో ఎద్దుకు త్రుటిలో తప్పిన ముప్పు



నవతెలంగాణ-వట్‌పల్లి

వ్యవసాయ బోరు బావుల వద్దకు సరఫరా అవుతున్న విద్యుత్ వైర్ తెగిపడి ఓ ఎద్దు మృత్యువాత పడింది. త్రుటిలో మరో ఎద్దు, రైతు బయటపడ్డారు. ఈ ఘటన వట్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని గొర్రెకల్ గ్రామంలో గురువారం మధ్యాహ్నం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గొర్రెకల్ గ్రామానికి చెందిన కురుమ భాగమ్మొల్ల బీరప్ప కౌలుకు చేస్తున్న పత్తి చేనులో తన ఎద్దులతో దున్నాడు. అనంతరం మేత కోసం ఒకదాని వెంట మరొక్కదాన్ని తీసుకెళ్తున్నాడు. అయితే వ్యవసాయ బోరు బావుల వద్దకు విద్యుత్ సరఫరా అవుతున్న ఎల్‌టి లైన్‌లో ఒక వైరు తెగి దారిలోకింద పడగా ముందుగా వెళ్తున్న ఎద్దు ఆ వైరుకు తగిలి పెద్ద కేక వేసి పడిపోయింది. వెంటే గమనించిన అతడు మరో ఎద్దును తాడుతో పక్కకు లాగి తాను కూడా జాగ్రత్త పడడంతో త్రుటిలో ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. ఈ విషయం సంబంధిత లైన్‌మెన్ సుధాకర్ కు తెలియజేయగా ఆయన వెంటనే విద్యుత్ సరఫరా ఆపేశాడు. మృత్యువాత పడిన ఎద్దు ఖరీదు రూ.80 వేల నుండి 90 వేల వరకు ఉంటుందని బాధిత రైతు వాపోతున్నాడు. ప్రభుత్వమే ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాడు. విద్యుత్ వైర్‌లపై పెద్ద పెద్ద కొమ్మలు అలుముకొని ఉన్నాయని.. గాలికి కొమ్మల రాపిడి వల్ల ఈ ప్రమాదం జరిగి ఉంటుందని విద్యుత్ అధికారులు నిర్ధారించారు.రైతు బీరప్పకు ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం అందేవిధంగా కృషి చేయాలని విద్యుత్ అధికారులకు గ్రామస్తులు విన్నవించారు.

గంజాయి, మత్తు పదార్థాలను విక్రయిస్తే కఠిన చర్యలు

- జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్
- రూ.3.75కోట్ల విలువ గల 13.990 కిలోల అల్ప్రాజోలం, 950.285 కిలోల ఎండు గంజాయి దహనం



నవతెలంగాణ-పటాన్‌చెరు

గంజాయి, మత్తు పదార్థాలను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సంగారెడ్డి జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ హెచ్చరించారు. జిల్లాలలోని వివిధ పోలీస్ స్టేషన్లో వివిధ కేసు ల్లో నిల్వ ఉంచిన ఎండు గంజాయి, అల్ప్రజోలంను మండలంలోని పాశంమైలారం పారిశ్రామిక వాడలో గల మెడికేర్ పరిశ్రమలో ఇన్సినిరేషన్ ప్రక్రియ ద్వారా దహనం గురువారం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ రూపేష్ మాట్లా డుతూ.. జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీసు స్టేషన్ లలో నమో దైన 13 కేసుల్లో నిందితుల నుండి సీజ్ చేసిన ప్రభుత్వ నిషేధిత అల్ప్రాజోలం 3-కిలోలు, ఎండు గంజాయి 950-కిలోలను, ఎన్‌డీపీఎస్ చట్ట ప్రకారం కోర్టు అనుమతి తీసుకని, న్యాయాధిపతుల ముందు కేసు ప్రాపర్టీని ఎఫ్ఎస్ఎల్ కొరకు శాంపిల్ తీసి మిగిలిన మొత్తాన్ని జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో ఇన్సినిరేషన్ ప్రక్రియ ద్వారా పర్యావరణ కాలుష్య నియంత్రణ నిబంధనలను పాటిస్తూ దహనం చేయడం జరిగిందన్నారు. దహనం చేసిన నిషేధిత అల్ప్రా జోలం, గంజాయి విలువ సుమారు 3.75 కోట్లు ఉంటుందన్నారు. కొందరు అక్రమార్జనలో భాగంగా అక్రమ అల్ప్రా జోలం తయారీ, గంజాయి సాగు, విక్రయిస్తూ పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని యువతను ప్రలోభాలకు గురి చేస్తూ మత్తులోకి దించుతున్నారన్నారు.అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వారిని అరికట్టడం కోసం జిల్లా వ్యాప్తంగా స్పెషల్ టాస్క్ ఫోర్స్ పోలీసుల ద్వారా విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహిస్తున్నారన్నారు. ఎవరైనా గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇకపై మత్తుకు బానిసలై గంజాయి లాంటి మత్తు పదార్థాలను సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందని హెచ్చరించారు. జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ సభ్యులు, అదనపు ఎస్పీ ఎ.సంజీవరావు, మెడికేర్ పరిశ్రమ మేనేజర్ శివారెడ్డి పటాన్ చెర్వు డియస్పి రవీందర్ రెడ్డి, సంగారెడ్డి డియస్పి సత్యయ్యగౌడ్, డీసిఆర్బీ ఇన్స్పెక్టర్ బి.రమేష్, పటాన్ చెరు ట్రాఫిక్ సీఐ లాలూనాయక్ లు పాల్గొన్నారు.

వినాయక చవితి ఉత్సవాలను సక్రమంగా నిర్వహించండి



నవతెలంగాణ-రామచంద్రాపురం

రాబోయే వినాయక చవితి ఉత్సవాలను సక్రమంగా ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి తెలిపారు. వినాయక చవితి ఏర్పాట్లపై రామచంద్రాపురం డివిజన్లోని రాయసముద్రం చెరువు ప్రాంతాన్ని గురువారం కార్పొరేటర్ పుష్ప నగేష్ మరియు వివిధ శాఖల అధికారులతో కలిసి మేయర్ సందర్శించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. వినాయక నిమజ్జనం చేసే ప్రాంతం అయిన రాయ సముద్రం చెరువులో గుర్రపు డెక్కను తొలగించాలని, చెరువుకు ఇరువైపులా భారీ కేడ్లు, విద్యుత్ అలంకరణ, 13 రోజులపాటు క్రేన్లను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. వినాయక చవితి ఉత్సవాల సమయంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత వారిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సురేష్, సిఐ జగన్నాథ్, వివిధ శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

నేడు ఖాజిపల్లిలో ఉచిత వైద్య శిబిరం

ఆర్కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత పరీక్షలు.. మందుల పంపిణీ



నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని పారిశ్రామిక ప్రాంతమైన ఖాజీపల్లి గ్రామంలో నేడు(శుక్రవారం) పెద్ద ఎత్తున ఉచిత వైద్య శిబిరాన్ని ఆర్కే ఫౌండేషన్, ఆర్‌వీఎం ఆస్పత్రి వైద్య బృందం నిర్వహించనున్నట్లు సామాజిక పర్యావరణవేత్త, అభ్యుదయవాది అడ్వకేట్,ఆర్కే ఫౌండేషన్ చైర్మన్ దండే రమాకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పారిశ్రామిక ప్రాంతమైన జిన్నారం మండలంలో వైద్య సహాయం వీలైనంత మేరకు అందించడానికి, సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా ఈ ఉచిత శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రజాసేవ కార్యక్రమాల్లో మెదక్ జిల్లా ప్రజా పరిషత్ చైర్మెన్‌గా సేవలందించిన తన తండ్రి కీర్తిశేషులు దండే రామకృష్ణ చూపిన బాటలో ముందుకు సాగుతూ సామాజిక సేవ కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. విద్య వైద్యం పర్యావరణ పరిరక్షణ తదితర రంగాల్లో రాబోయే రోజుల్లో సామాజిక కార్యక్రమాలు విస్తృతంగా చేపటపడతామన్నారు. నేటి ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో దండే రమాకాంత్, శ్రీధర్ బృందం తదితరులు పాల్గొన్నారు.

కౌన్సిలర్‌గా ప్రమాణ స్వీకారం చేసిన నరసింహారాజు



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపల్ పదో వార్డ్ కౌన్సిలర్‌గా నరసింహారాజు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని మున్సిపల్ తాత్కాలిక కార్యాలయంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ మంగతాయారు నరసింహారాజుతో ప్రమాణ స్వీకారం చేయించి, అధికారిక సర్టిఫికెట్ అందజేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జైపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో నూతన కౌన్సిలర్ నరసింహారాజును ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం నుంచి సాయిబాబా ఆలయం వరకు కాంగ్రెస్ శ్రేణులు విజయోత్సవ ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు వి.చంద్రారెడ్డి మాట్లాడుతూ.. న్యాయస్థానాలు ఇచ్చిన తీర్పుకు కట్టుబడి ఉండాలన్నారు. తప్పు దోవ పట్టించే విధంగా స్టే ఇవ్వాలని కోరగా న్యాయస్థానం తోసిపుచ్చిందన్నారు. అనర్హతవేటుకు గురైన బూరం శైలజ పై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మంగతాయారు, ఆర్.ఓ నర్సింహులు, వైస్ చైర్మన్ అనిల్‌రెడ్డి, కౌన్సిలర్లు గోపాలమ్మ చంద్రయ్య, స్థానిక నాయకులు మహేందర్‌రెడ్డి , లక్ష్మారెడ్డి, సంపత్‌రెడ్డి, శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర కార్మిక నాయకులు వరప్రసాద్ రెడ్డి, రాజ్‌గోపాల్, మాజీఎంపీటీసీరాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యా రంగానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

- బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



నవ తెలంగాణ-హుస్నాబాద్ రూరల్

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యతనిస్తూ రూ.11 వేల కోట్ల తో 25 వేల ప్రభుత్వ పాఠశాలలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా మౌలిక వసతులను కల్పిస్తున్నామని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం హుస్నాబాద్ పట్టణంలోని శుభం గార్డెన్స్‌లో రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ నియోజకవర్గస్థాయి విద్యాశాఖ అధికారుల సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ సంవత్సరాల తరబడి తీరని సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక పరిష్కరించామన్నారు. ఉపాధ్యాయులు చైతన్యవంతమైన సమాజ నిర్మాతలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.5 వేల కోట్లతో 30 నియోజకవర్గాలలో 25 ఎకరాల్లో సమీకృత గురుకుల విద్యాలయాలను ప్రభుత్వం త్వరలో ఏర్పాటు చేయనుందన్నారు. డీఈవోలు, ఎంఈఓ లు, హెచ్ఎంలు, హాస్టల్ వార్డెన్లు విద్యాలయాల్లో అవసరమైన మౌలికవసతులు, విద్యావసతుల కల్పన కొరకు నివేదికలు పంపాలన్నారు. కాలేజీలు, స్కూళ్లు, హాస్టళ్ళ వారిగా సమస్యల వివరాలను ప్రభుత్వం చూసించిన 55 అంశాల ఫార్మాట్‌లో సేకరించిన సమస్యలపై రెండు మూడు రోజుల్లో ఉపముఖ్యమంత్రి నేతృత్వంలో నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈ సమీక్షా సమావేశంలో హుస్నాబాద్ ఆర్డీఓ రామ్మూర్తి, ఏఎస్పీ సతీష్, మున్సిపల్ ఛైర్ పర్సన్ ఆకుల రజిత, తహసీల్దార్ రవీందర్, సిద్దిపేట డిఇఓ శ్రీనివాస్ రెడ్డి,కరీంనగర్ డిఇఓ జనార్దన్ రావు, హన్మకొండ డిఇఓ వాసంతి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
సంగారెడ్డి
శుక్రవారం | 30 ఆగస్టు 2024 | www.navatelangana.com

యువత స్వయం ఉపాధి ఎంచుకోవడం హర్షణీయం



నవతెలంగాణ-పటాన్‌చెరు

ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా యువత స్వయం ఉపాధి ఎంచుకొని వ్యాపార రంగంలోకి ప్రవేశించడం హర్షణీయమని కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంట్ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. మండలంలోని పెద్దకంజర్ల గ్రామానికి చెందిన ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు సత్యానారాయణ ఏర్పాటు చేసిన టీ టైం షాప్‌ని ఆయన ముఖ్యఅతిథిగా హాజరై గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ యువత స్వయం ఉపాధిని ఎంచుకోవడం ద్వారా తమ సొంత కాళ్లపై తాము నిలబడడంతో పాటు మరికొందరికి ఉపాధి కల్పించడానికి అవకాశం ఉంటుందన్నారు. ఎన్ఎంఆర్ యువసేన సభ్యుడు ప్రారంభించిన ఈ వ్యాపారం అభివృద్ధి చెందాలని ఆయన అభిలాషించారు. ఈ కార్యక్రమంలో భూపాల్ రెడ్డి, సంజీవ రెడ్డి,నరేష్ రెడ్డి, లక్ష్మణ్, యాదయ్య గౌడ్,నాగరాజు,ముత్యాలు,నాగభూషణం, లక్ష్మణ్, బాబు, విఘ్నేష్ కుమార్,శ్రీనివాస్ ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

వినాయక నిమజ్జనాలకు జిహెచ్ఎంసీ ప్రత్యేక ఏర్పాట్లు



నవతెలంగాణ-పటాన్‌చెరు

రానున్న వినాయక చవితిని పురస్కరించుకొని వినాయక నిమజ్జనం కొరకు ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా జిహెచ్ఎంసీ ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి అన్నారు. 113 వ డివిజన్ పటాన్‌చెరు డివిజన్‌లోని సాకి చెరువును స్థానిక పటాన్‌చెరు డివిజన్ కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్‌తో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వినాయక నిమజ్జనాలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా జిహెచ్ఎంసి తరపు నుండి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. చెరువులలో పేరుకుపోయిన గుర్రపు డెక్కను, పిచ్చి మొక్కలు, ముళ్ళపొదలను తొలగించాలని మేయర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో రామచంద్రపురం కార్పొరేటర్ పుష్ప నగేష్ యాదవ్, జిహెచ్ఎంసి సిబ్బంది, పలువురు నాయకులు, పోలీసు వారు పాల్గొన్నారు.

భూసేకరణ నిలిపివేయాలని ఎంపీకి వినతి

నవతెలంగాణ-న్యాల్‌కల్

ఫార్మాసిటీ కోసం తమ భూములను లాక్కోవద్దని.. వెంటనే భూసేకరణ నిలిపివేయాలని డప్పురు, మల్గి, వడ్డీ, భూ బాధితులు ఎంపీ సురేష్ శెట్కార్‌కు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా భూ బాధితులు డప్పురు శివరాజ్, రవికుమార్ మాట్లాడుతూ.. ఫార్మాసిటీ కంపెనీలు భూ సేకరణ వెంటనే నిలిపివేసేలా చర్యలు తీసుకోవాలని ఎంపీని కోరారు. పచ్చని భూముల్లో ఫార్మాసిటీ కంపెనీలు వస్తే.. జీవనాధారం పోయి రైతులు రోడ్డున పడతారని ఎంపీ ఎదుట గోడు వెల్లబోసుకున్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో కిరణ్ గౌడ్, సుభాష్ సెట్, రవి గౌడ్, రాజు, నాగన్న, నరేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ



నవతెలంగాణ-హత్నూర

మండల కేంద్రమైన హత్నూర రైతు వేదికలో పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి చేతులమీదుగా గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పేదింటి ఆడబిడ్డలకు వివాహానికి వరంగా మారిందన్నారు. ఈ పథకం దేశంలోనే ఆదర్శంగా నిలిచే విధంగా మాజీ సీఎం కేసీఆర్ తీసుకురావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి స్వప్న, తహశీల్దార్ ఫర్విన్ షేక్, డిప్యూటీ తహశీల్దార్ దావూద్ అహ్మద్, అధికారులు నాయకులు,ఆయా గ్రామాల తాజా మాజీ సర్పంచులు ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ కార్యకర్తలు



నవతెలంగాణ-కంగ్టి

మండలంలోని జీర్గి తాండ, రామ్‌సింగ్ తండాలోని బీజేపీ నాయకులు, కార్యకర్తలు సుమారు వందమంది స్థానిక మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికీ కండువాలు కప్పి పార్టీలోకి భూపాల్‌రెడ్డి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి మీద నమ్మకం లేకనే ప్రజలు తిరిగి సొంతగూటికి చేరుతున్నారన్నారు. పార్టీలో చేరిన వారిలో లంబాడా హక్కుల సమితి సంగం జిల్లా అధ్యక్షులు, సురేష్, కిషన్, జగదీశ్, విఠల్, సోమ్లా, సంతోష్, సుధాకర్ తదితరులు ఉన్నారు.

ఈపీఎఫ్ కార్యాలయంలో ప్రశాంతంగా ఎన్నికలు



నవతెలంగాణ-పటాన్‌చెరు

పటాన్ చెరు ఈపీఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో గురువారం ఎలక్షన్ ఆఫీసర్ మల్లయ్య ఆధ్వర్యం లో జరిగిన ఈపీఎఫ్ ఆఫీస్ యూనియన్ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి ఈపీఎఫ్ యూనిట్ ఉపాధ్యక్షులుగా చంద్రశేఖర్, యూనిట్ సెక్రటరీగా అబ్దుల్ అజీమ్, మధుబాబు ఆర్గనైజింగ్ సెక్రెటరీ, సత్య కిరణ్ ట్రెజరర్, ముగ్గురు ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎలక్షన్ ఆఫీసర్ మల్లయ్య తెలిపారు.

తెలుగు భాష ఔన్నత్యాన్ని కాపాడాలి



నవతెలంగాణ-జోగిపేట

తెలుగు భాష ఔన్నత్యాన్ని కాపాడాలని జోగిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రజిత అన్నారు. గురువారం తెలుగు భాషా దినోత్సవం పురస్కరించుకొని కళాశాలలో తెలుగు భాష ఉపన్యాసకులు విట్టల్ ను సన్మా నించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాట్లాడుతూ గిడుగు రామ్మూర్తి చేసినటువంటి తెలుగు భాషా కృషి వ్యవహారిక భాష ఉద్యమకారుడిగా అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగు సబ్జెక్టులో 99 మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీనివాస్, గోవర్ధన్ రెడ్డి, శ్రవణ్ కుమార్, జక్కుల మల్లేశం, శ్రీనివాస్, జీల మల్లేశం, రాజ్ కుమార్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

జహీరాబాద్‌కు ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ మంజూరీపై హర్షం



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌కు జాతీయ పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా కేంద్రం ప్రభుత్వం ఇండస్ట్రియల్ స్మార్ట్ మంజూరు చేయడం పట్ల బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం జిల్లా పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ.. కేంద్ర క్యాబినెట్ బుధవారం ఆమోదించిన 12 స్మార్ట్ సిటీల్లో జహీరాబాద్ స్థానం కల్పించడం సంతోషకరమన్నారు. వికసిత్ భారత్‌లో భాగంగా స్మార్ట్ సిటీకి కేంద్రం ఆమోదం తెలిపారని.. దీనిద్వారా రానున్న కాలంలో సుమారు 10 వేల కోట్లకు పైగా పెట్టుబడులు వస్తాయన్నారు. సుమారు 3 వేల ఎకరాల్లో రూ. 2,500 కోట్ల వ్యయంతో స్మార్ట్ సిటీ ఏర్పాటు అవుతుందని.. తద్వారా రెండు లక్షలకు పైగా మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి, ఉద్యోగ అవకాశాలు దొరుకుతాయన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు పోచారం రాములు, ప్రధాన కార్యదర్శి అనంతరావు కులకర్ణి, జిల్లా కార్యదర్శి మందుల నాగరాజ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నర్సారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా కార్యాలయ కార్యదర్శి దోమల విజయకుమార్, పాల్గొన్నారు.

ఆడబిడ్డలకు అండగా ప్రభుత్వ ధ్యేయం..



నవతెలంగాణ-న్యాల్‌కల్

పేద ఆడబిడ్డలకు ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి అన్నారు . జహీరాబాద్ లో ఎస్వి కన్వెన్షన్ హాల్ కళ్యాణ లక్ష్మీ షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎంపీ స్థానిక నాయకులతో కలిసి లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు . న్యాల్ కల్ మండలంలో 119 మంది మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు ఈ కార్యక్రమంలో ఉప తాసిల్దార్ రాజిరెడ్డి , కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి , భాస్కర్ రెడ్డి , కిరణ్ కుమార్ గౌడ్ , గౌసొద్దిన్ , ఆయా గ్రామాల లబ్ధిదారులు ఉన్నారు ...

రాళ్లకత్వ క్రషర్ల పై ఫిర్యాదు

నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని రాళ్లకత్వ గ్రామంలో గల 286 సర్వే నెంబర్ భూముల్లో అక్రమ క్రషర్లను వెంటనే తొలగించాలని కోరుతూ ఆ గ్రామస్తులు తహసీల్దార్ బిక్షపతికి గురువారం ఫిర్యాదు చేశారు. అసైన్డ్ భూముల్లో అక్రమ క్రషర్ల నిర్మాణాలు తమ పాలిట శాపంగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. కొంతమంది రైతులు అసైన్డ్ భూములను లీజుకివ్వడం అక్రమంగా క్రషర్ల వ్యవహారం చోటు చేసుకోవడం తదితర అంశాలపై రెవెన్యూ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జిన్నారం మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు సోలక్‌పల్లి కొత్తకాపు జగన్ రెడ్డి, టిఆర్ఎస్ మండల నేత ఆది రామకృష్ణ వాళ్లకతో మాజీ ఉపసర్పంచ్ గణేష్, మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గంగురాజు, రాళ్లకత్వ జింక గణేష్, గంగుభాస్కర్ వెంకటేష్ పాల్గొన్నారు

నిబంధనలు అతిక్రమించిన లారీలు పట్టివేత

నవతెలంగాణ-న్యాల్‌కల్

వేబిల్ లేకుండా అధిక లోడ్‌తో వెళ్తున్న ఇసుక లారీలను పోలీసులు పట్టుకున్నారు. హద్నూర్ ఎస్ఐ రాము నాయుడు తెలిపిన వివరాల ప్రకారం.. సంగారెడ్డి నుంచి బీదర్ వైపు వెళ్తున్న ఇసుక లారీలను గంగ్వార్ చౌరస్తాలో ఆపి తనిఖీ చేయగా.. వేబిల్ లేకుండా అధిక లోడ్‌తో వెళ్తున్నట్టు గుర్తించామని ఎస్ఐ తెలిపారు. దాంతో నిబంధనలు పాటించని 5 ఇసుక లారీలను పట్టుకున్నామన్నారు. ఆ లారీలపై కేసులు చేసి సీజ్ చేశామన్నారు.

బేషరతుగా 2 లక్షల రుణమాఫీ వెంటనే చేయాలి

బేషరతుగా రైతుల రెండు లక్షల రుణమాఫీ వెంటనే చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టారు. జిల్లా కేంద్రంలో డీఆర్ఓకు, మండల కేంద్రాల్లో తహసీల్దార్‌లకు వినతిపత్రాలు అందజేశారు. వెంటనే మాఫీ చేయకపోతే.. ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.



నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట పెద్ద ఎత్తున ధర్నా చేపట్టి.. అనంతరం డీఆర్ఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం అర్హులైన రైతుల రుణాలు రెండు లక్షల వరకు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ జీవో 567ను సవరణ చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ మంత్రులు రోజుకో పత్రిక ప్రకటన చేయడంతో రుణమాఫీ పైన రైతుల్లో ఆందోళన నెలకొన్నదన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు 22 లక్షల మంది రైతుల ఖాతాలో 17,933 కోట్ల రూపాయలు మాత్రమే రైతులకు వచ్చిందన్నారు. ఇంకా 20 లక్షల పైన రైతులకు రుణమాఫీ అమలు కాలేదన్నారు. ఎన్నికల ముందు ఏకకాలంలో రైతుల 2 లక్షల పంట రుణాలను మాఫీ చేస్తానని వాగ్దానం చేసి, ఆచరణలో కొర్రీలు పెట్టి రైతు రుణమాఫీ చేయడం లేదని విమర్శించారు. సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా సుమారు 2.70 లక్షల మంది రైతులు ఉంటే, ఇప్పటి వరకు మూడు విడుతలలో 97,873 మంది రైతులకు 846. 31 కోట్ల రూపాయల మాత్రమే రుణమాఫీ అయిందని అన్నారు. ఇంకా వేలాది మంది రైతులు రుణమాఫీ కాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం ఎన్నికల ముందు రెండు లక్షల రుణమాఫీ అని చెప్పి ఇప్పుడు రేషన్ కార్డు పరిగణలోకి తీసుకోవడంతో అనేకమంది రైతులకు రుణమాఫీ రాలేదు. ఆధార్, బ్యాంక్ అకౌంట్ ,పట్టాపాస్ బుక్ లో తప్పులు ఉన్న రైతుకు రుణమాఫీ రాకపోవడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారు. టెక్నికల్ సమస్యను దృష్టిలో పెట్టుకొని రుణమాఫీ చేయకపోవడం సరైనది కాదు అని అన్నారు. వెంటనే వాటిని కూడా సరి చేసి రైతులకు రుణమాఫీ చేయాలని సీపీఐ(ఎం) సంగారెడ్డి జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుందన్నారు. సర్వేల పేరుతో కాలయాపన చేయడం సరికాదన్నారు వెంటనే రెండు లక్షల రుణమాఫీ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా సభ్యులు బి.మల్లేశం, మాణిక్యం, జి.సాయిలు, జిల్లా కమిటీ సభ్యులు యాదగిరి, ఎం.నర్సింలు నాయకులు కృష్ణ మల్లారెడ్డి, విట్టల్ ఇతరులు పాల్గొన్నారు.

సదాశివపేట : స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిరసన చేపట్టి జూనియర్ అసిస్టెంట్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ సదాశి వపేట ఏరియా కార్యదర్శి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీ చేసినట్లు ప్రకటించింది రాష్ట్ర ప్రభుత్వం కేబినెట్ మంత్రులు రోజుకో ప్రకరణ చేయడంతో రుణమాఫీ పైన రైతులు ఆందోళన నెలకొంది తక్షణమే రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి కయుం, జి శ్రీనివాస్, మహేష్, రాజు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

అమీన్‌పూర్ : కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, ఎలాంటి షరతులు లేకుండా రైతులకు రెండు లక్షల రుణ మాఫీ చేయాలనీ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్‌కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు నర్సిహ్మారెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ రైతులకు రెండు లక్షలు రుణ మాఫీ చెస్తానని హామీ ఇచ్చిందని.. కానీ అధికారంలోకి వచ్చాక షరతులు పెట్టి ఇబ్బందులు పెడుతున్నది. అలా కాకుండా వెంటనే అర్హులైన రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జార్జ్, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

కంది : సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో డిప్యూటీ తహసీల్దార్ మల్లయ్యకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎం. నర్సిములు మాట్లాడుతూ.. ఎన్నికల ముందు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని.. ఎన్నికల్లో గెలిచిన తర్వాత ఆగస్టు 15 వరకు మూడు దఫాలుగా మాఫీ చేస్తానని హామీ ఇచ్చి.. చివరికి కొంతమందికి మాత్రమే మాఫీ చేసి మిగిలిన రైతులను ఆగం చేశారన్నారు. వెంటనే రైతులందరికీ రుణమాఫీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు సిహెచ్.నరసింహులు, ఎం. ఆనంద్, సంజీవులు, రాజు, మల్లేష్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

జోగిపేట : సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జోగిపేట డిప్యూటీ మధుకర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ అందోల్ డివిజన్ కార్యదర్శి డి. విద్యాసాగర్ మాట్లాడుతూ.. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం.. ఎలాంటి షరతులు లేకుండా రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయాలన్నారు. లేని యెడల రైతుల పక్షాన ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకుడు ప్రభాకర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

నారాయణఖేడ్‌రూరల్ : సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు రమేష్ మాట్లాడుతూ.. ఎలాంటి షరతులు లేకుండా రెండు లక్షల వరకు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ జీవో 567ను సవరణ చేయాలన్నారు. సర్వేలా పేరుతో కాలయాపన చేయడం సరికాదన్నారు. వెంటనే రెండు లక్షల రుణమాఫీ చేయాలన్నారు.కార్యక్రమంలో నాయకులు సతీష్, మైపాల్, నాని, అంజయ్య పాల్గొన్నారు.

కొండాపూర్ : సీపీఐ(ఎం) మండల నాయకులు, రైతులు తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి.. అనంతరం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి కే.రాజయ్య మాట్లాడుతూ.. ఎలాంటి ఇబ్బందులు పెట్టకుండా.. తాత్సారం చేయకుండా వెంటనే మాఫీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బాబురావు, వెంకటేశం,పాషా, అంజయ్య, అమృతమ్మ, తదితరులు రైతులు పాల్గొన్నారు.

మునిపల్లి : సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ ఆశాజ్యోతికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల నాయకుడు ఎస్ రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. కొందరికే రుణమాఫీ అయిందని.. దాంతో వేలాది మంది రైతులు రుణమాఫీ జరగక ఇబ్బంది పడుతున్నారన్నారు. వారందరికీ వెంటనే రెండు లక్షల రుణాన్ని మాఫీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీ.నగేష్, ఎం సుభాష్, ఎం.శ్రీనివాస్, ఎస్ లక్ష్మణ్ గౌడ్,సిహెచ్‌అశోక్, సిహెచ్ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.















ఎంఆర్ఎఫ్ సహకారంతో ప్రభుత్వాసుపత్రికి నూతన అంబులెన్స్

జెండా ఊపి సేవలు ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-కల్హేర్

మండల కేంద్రమైన కల్హేర్ గ్రామ సామాజిక ఆరోగ్య కేంద్రానికి ఎంఆర్ఎఫ్ కంపెనీ.. స్వచ్ఛంద సంస్థ అండర్ కార్పొరేషన్ సోషల్ రెస్పాన్సిబిలిటీ వారి సహకారంతో బహుకరించిన నూతన అంబులెన్స్ సేవలను నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గురువారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిని సందర్శించి సిబ్బంది హాజరు తీరని పరిశీలించారు. ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్యం మరియు మందులు గురించి రోగులను అడిగి తెలుసుకుని సరైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మారుమూల ప్రాంతమైన కల్హేర్ ఆసుపత్రిలో వైద్యం అందించిన తర్వాత పెద్ద ఆసుపత్రికి వెళ్లడానికి ఎంఆర్ఎఫ్ కంపెనీ వాళ్ళు ఉచితంగా అంబు లెన్స్‌ను ఆసుపత్రికి అందించారన్నారు. వారికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవకాశాన్ని స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఏ గ్రామంలో ఎక్కువగా జ్వరాలు జలుబు మరియు ఇతర వ్యాధులు ప్రబలితే స్థానిక వైద్యులు ఆ గ్రామాల్లో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆసుపత్రి వైద్యులు డాక్టర్ అనిల్ రెడ్డి, హెల్త్ సూపర్వైజర్ మాణిక్యం, ఆసుపత్రి సిబ్బంది, పోచయ్య మండల కాంగ్రెస్ అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ మల్లేశం, వీర్ శెట్టి, తుకారాం, భాస్కర్ సెట్,గోపాల్, నరసింహ రెడ్డి, దేవదాస్, నాగన్న శ్రీకాంత్ గౌడ్, మచెందర్, రమేష్, నారాయణ, తదితర మండల నాయకులు పాల్గొన్నారు.

మహిళలకు అండగా నిలుస్తున్నది కాంగ్రెస్ పార్టీనే..



నవతెలంగాణ -కంగ్టి

తరతరాలుగా మహిళలకు అండగా నిలుస్తున్నది కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు. గురువారం స్థానిక బసవ ప్రదీప్ ఫంక్షన్ హాల్లో 61 మందికి షాదీ ముబారక్, కల్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ.. గత యాభై ఏండ్లుగా కాంగ్రెస్ పార్టీ మహిళలు, బడుగు, బలహీన వర్గాల కోసం పాటుపడుతు న్నదన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీ హామీలను నెరవేరుస్తున్నామని.. రైతులకు రుణమాఫీ కూడా చేశామన్నారు. గత ప్రభుత్వంలో ఆపిన కల్యాణ లక్ష్మి చెక్కులను తమ ప్రభుత్వంలో అందిస్తున్నామన్నారు. ఇచ్చిన హామీలు నెరవేస్తూ ప్రజల కండ్లల్లో ఆనందం చూస్తున్నామన్నారు. కంగ్టిలో 30 పడకల ఆసుపత్రి మంజూరీకి వైద్య ఆరోగ్య శాఖమంత్రి దామోదర రాజానర్సింహా సానుకూలంగా స్పందించారని.. నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామఅన్నారు. జాతీయ క్రీడల దినోత్సవం సందర్భంగా పాఠశాలలో నిర్వహిస్తున్న ఆటలపోటీలను ప్రారంభించి విద్యార్థులకు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విష్ణుసాగర్, డిప్యూటీ తహసీల్దార్ జుబేర్, ఎంఈఓ శంకర్, నాయకులు దామ నాగన్న, మనోజ్ పాటిల్, నాగ్నాత్ సార్, శ్రీను రెడ్డి, బషీరెడ్డి, కల్లు పాటిల్ నాగూర్, తదితరులు పాల్గొన్నారు.

పేదల ఇండ్ల జోలికి రావొద్దు



నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రజా ప్రభుత్వం పేదల ఇండ్ల జోలికి రావొద్దు అని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి. మహబూబ్ ఖాన్ అన్నారు. సంగారెడ్డి పట్టణంలోని 29వ వార్డ్ మార్క్సనగర్‌లో సీపీఐ బృందం గురువారం పర్యటించింది. ఈ సందర్భంగా మహబూబ్ ఖాన్ మాట్లాడుతూ.. మార్క్సనగర్‌లో గత 30 ఏండ్లుగా నివాసం ఉంటున్న పేదల జోలికి ప్రభుత్వం రావొద్దని విజ్ఞప్తి చేశారు. సెప్టెంబర్ 2న కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తామన్నారు. స్థలం ఇప్పించిన వారికి ఇండ్లు కాపాడు కోవడం తెలుసు అని అన్నారు. అధికారులు మార్కింగ్ పెట్టి కాలనీవా సులను బెదిరించడం మానుకోవాలన్నారు. గత 30ఏండ్లుగా నివాసం ఏర్పరచుకొని ఇంటి పన్ను, నల్ల బిల్లు, కరెంటు చార్జీలు కడుతున్నారని.. వారికి పట్టాలు ఇవ్వకుండా ప్రజెంట్ ఆక్యూపేయర్ పేరుతో కట్టించుకున్న అధికారులు ఈ కాలనీ చెరువు గుంట పక్కన ఉందని మార్కింగ్ వేసి కాలనీ వాసులను భయభ్రాంతులకు గురి చేయడం సరికాదన్నారు. నిలువ నీడలేని నిరుపేదల ఇండ్ల జోలికి ప్రభుత్వం అధికారులు రాకూడదని విజ్ఞప్తి చేశారు. రెగ్యులేషన్ కోసం జీవో నెంబర్ 58 ప్రకారం పలుమార్లు దరఖాస్తు చేసుకున్నప్పటికీ రెగ్యులేషన్ చేయకుండా కాలయాపన చేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు పన్యాల వజీర్ బేగ్ జిల్లా కౌన్సిల్ సభ్యులు సిహెచ్. కాశీనాథ్, బి.అనురాధ గౌసొద్దిన్, శంకరయ్య, గౌస్ బాబా, శంషుద్దీన్, విజయ్, కర్ణాకర్, రజియా బేగం, తులసమ్మ, శోభ పోచమ్మ, నారమ్మ కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం





నవతెలంగాణ-సంగారెడ్డి

నారాయణ ఉన్నత పాఠశాల సంగారెడ్డి బ్రాంచ్‌లో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం నిర్వహించారు. మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వివిధ క్రీడా పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ప్రిన్సిపాల్ లక్ష్మణ్ మాట్లాడుతూ.. క్రీడల ప్రాధాన్యతను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జీఎం. గోపాల్ రెడ్డి, ఏజీఎం శ్రీవల్లి కుమార్, అకాడమిక్ డీన్ అశోక్ రాజు, కోఆర్డినేటర్ కనకరాజు, వైస్ ప్రిన్సిపాల్ తేజస్విని, శ్వేత, పి.ఈ.టి.పవన్ ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో రెండ్రోజుల పాటు ఉద్యోగులకు క్రీడలను నిర్వహించారు. క్రీడల ముగింపు, బహుమతి ప్రదానం కార్యక్రమాన్ని స్థానిక టీఎన్జీవో భవన్‌లో గురువారం నిర్వహించగా.. టీఎన్జీవో జిల్లా అధ్యక్షులుఎండి.జావిద్ అలీ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడాకారులు క్రమశిక్షణతో మెలుగుతూ కోచ్‌లకు గౌరవాన్ని ఇవ్వాలని.. క్రీడాకారులందరూ ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారన్నారు. వివిధ క్రీడలల్లో గెలుపొందిన ఉద్యోగులందరికీ బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో డీవైఎస్ఓ యమ్. ఖాసీంబేగ్, టీఎన్జీవోస్ జిల్లా సెక్రెటరీ రవి, అసోసియేట్ అధ్యక్షులు కసిని శ్రీకాంత్, పి.వెంకట్ రెడ్డి, కోశాధికారి జి.శ్రీనివాస్ హాకీ సంఘం అధ్యక్షులు రఘునందన్ రెడ్డి, బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి జగదీష్, టీజీవోస్ సంఘం జిల్లా అధ్యక్షులు వైద్యనాథ్, హాకీ సీనియర్ కోచ్ సాయికుమార్, వసతి గృహ సంఘం రాష్ట్ర ఎండి ఖాజాగౌస్ మొయినుద్దీన్, కోచ్‌లు, పీఈటీలు ఉద్యోగులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆఫ్ సంగారెడ్డి ఆదర్శ ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని సంగారెడ్డి ప్రభుత్వ నూతన ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. పాఠశాలకు రూ.10,000 క్రీడా సామాగ్రిని ప్రధానోపాధ్యాయులు షహనాజ్ బేగంకి ప్రభాకర్ చేతుల మీదుగా క్లబ్ అధ్యక్షులు అందజేశారు. చెస్, క్యారమ్స్, రన్నింగ్ పోటీలలో గెలు పొందిన విజేతలకు సర్టిఫికెట్స్, మెమంటోలను అందజే శారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని లయన్స్ క్లబ్ జోన్ చైర్మెన్ లాయర్ మంగళపర్తి వెంకటేశం సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ లయన్ జులకంటి ప్రభాకర్, క్లబ్ అధ్యక్షులు జార్జ్ మ్యాథ్యూ క్లబ్ కార్యదర్శి లయన్ నాయికోటి రామప్ప, లయన్ క్విస్ట్ చైర్మన్ లాడే మల్లేశం, లయన్ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, శ్రీధర్ రెడ్డి, భరతయ్య, కిరణ్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, ఉపాధ్యాయ బృందం శ్రీనివాస రెడ్డి ఆదిలక్ష్మి, పద్మావతి, శివకుమార్, పీఈటీ నాగరాజు గౌడ్, సీఆర్‌పిలక్ష్మి నారాయణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చౌటకూర్ : మండలంలోని సుల్తాన్‌పూర్ జేఎన్టీయూ కళాశాలలో జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ప్రిన్సిపల్ నరసింహ ఆధ్వర్యంలో షటిల్, బ్యాడ్మింటన్ క్రీడలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ (స్పోర్ట్స్ ఇన్చార్జ్) డా. రాఘవేందర్ రావు, అధ్యాపకులు జోషి శ్రీపాల్, రజనిష్, ప్రసన్నలక్ష్మి, సి ఆర్ సి చైర్మన్ డా. సురేష్ శ్రీపాద, ఫిజికల్ డైరెక్టర్ త్రిశూల్ తదితరులు పాల్గొన్నారు.





సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



నవతెలంగాణ-మనూర్

మండలంలోని రాణాపూర్ గ్రామానికి చెందిన భాగయ్యకు రూ.18,000 సీఎంఆర్ఎఫ్ చెక్కును ఉమ్మడి మెదక్ జిల్లా ప్రణాళిక సభ్యులు నగేష్ శెట్కార్ గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రాగానే ప్రజల సంక్షేమం కోసం ఆరోగ్య శ్రీ పథకాన్ని రూ.10 లక్షలకు పెంచిందన్నారు.ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు సాయిలు, మనూర్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుభాష్ రావ్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

పంట మార్పుతో అధిక దిగుబడి సాధించవచ్చు

నవతెలంగాణ-టేక్మాల్



చిరుధాన్యాల పంటల సాగుతో రైతులకు లాభం చేకూరుతుందని మిల్లెట్ మ్యాన్ ఆఫ్‌ది తెలంగాణ వీరిశెట్టి తెలిపారు. గురువారం మండల రైతు సహకార సంఘం (ఫార్మర్ ప్రోడక్ట్ ఆఫీస్) ఆధ్వర్యంలో టేక్మాల్ మండలంలోని బుడమటిపల్లి పల్వంచ గ్రామాల్లో సాగు చేస్తున్న చిరుధాన్యాలైన కొర్ర పంట రైతుల సమక్షంలో పరిశీలన చేసి పలు సూచనలు అందించారు. గ్రామాల్లోని రైతులు చిరుధాన్యాల సాగుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అధిక లాభాలు దిగుబడులు పొందాలంటే చిరుధాన్యాల పంటలైన కొర్రలు సజ్జలు రాగులు సాగుచేసి దిగుబడి పొందాలన్నారు. చిరుధాన్యాల సాగుకు అవసరమగు విత్తనాలను రైతులకు ఫార్మర్ ప్రోడక్ట్ సంఘం ద్వారా ఉచితంగా అందిస్తామని తెలిపారు. ఇందులో ఫార్మర్ ప్రొడక్ట్ ఆఫీస్ సంఘం సీఈవో వెంకటేశం, డైరెక్టర్లు పెంటయ్య బీరప్ మంగలి సంగమేశ్వర్, సాకలి సాయిలు, దత్తు., కృష్ణ తదితరులతో పాటు రైతులు పాల్గొన్నారు.

రుణమాఫీ రైతుల వివరాలను సేకరించిన అధికారులు

- సాంకేతిక కారణాలతో రుణమాఫీ కాని రైతులు అధైర్య పడొద్దు డిఏఓ గోవింద్

నవతెలంగాణ-చిలిపిచేడ్



మండలంలో రుణమాఫీ కానీ రైతుల వివరాలను వ్యవసాయ అధికారులు వివరాలు సేకరించారు. గురువారం చండూర్ గ్రామంలో డిఎవో గోవిందు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుణమాఫీ అర్హత ఉండి రేషన్ కార్డు లేని రైతుల వివరాలు సేకరించి, ఆ వివరాలను యాప్‌లో పొందుపరచారని అన్నారు. వివిధ సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ కానీ రైతులు అధైర్యపడవద్దు అని వారికి కూడా త్వరలో రుణమాఫీ అయ్యేలా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఓ రాజశేఖర్, ఏఈ ఓలు భూపాల్, రమ్య, తదితర రైతులు పాల్గొన్నారు.

రైతులు రైతులు వ్యవసాయ శాఖ అధికారులకు సహకరించాలి

- వ్యవసాయ అధికారి రాంప్రసాద్

నవతెలంగాణ-టేక్మాల్



రైతులు గ్రామంలోకి వచ్చిన వ్యవసాయ అధికారులకు పూర్తిగా సహకరించాలని మండల వ్యవసాయ అధికారి రాంప్రసాద్ అన్నారు. గురువారం మండల పరిధిలోని పాల్వంచ గ్రామంల పంట రుణ మాఫీలో భాగంగా కుటుంబ సభ్యుల నిర్ధారణ రైతుల సమక్షంలో రైతు రుణమాఫీ అప్‌లో చేయడం జరిగింది. ఇందులో మండలం వ్యవసాయ అధికారి రాంప్రసాద్ పాల్గొన్నారు.

పేటలో తెలుగు మాతృభాషా దినోత్సవం

నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్



పెద్ద శంకరంపేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం తెలుగు మాతృభాష దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ మాతృభాష తెలుగు విశిష్టత గురించి వివరించారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేయడంతో పాటు, మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది రవి, అనిత, ప్రవీణ్ కుమార్, ఆనంద్, ప్రవీణ్, సమీయుల్లా విద్యార్థులు పాల్గొన్నారు.

కళాశాల, పాఠశాల సమస్యలను పరిష్కరిస్తాం

- ఆర్డిఓ జయచంద్ర రెడ్డి

నవతెలంగాణ-తూప్రాన్



తూప్రాన్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని కళాశాలలో పాఠశాలలో గురుకుల పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ఆర్డీవో జయ చంద్రారెడ్డి ప్రత్యేక సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో జయచంద్ర రెడ్డి మాట్లాడుతూ తూప్రాన్ రెవెన్యూ డివిజన్ పరిధిలో గల ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్, ప్రధానోపాధ్యాయులు ప్రభుత్వ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్, ఏఈ.పి.ఆర్, ఎఇ. ట్రాన్స్కో, ఏఈ మిషన్ భగీరథ తదితర సంబంధిత అధికారులతో సంబంధిత సంస్థలలో ఏదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. విద్యా సంస్థల సమస్యల పరిష్కారానికి మార్గాలను, విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

చారి హాస్పిటల్‌లో ఉచిత ఫెర్టిలిటీ శిబిరం

నవతెలంగాణ-నార్సింగి



సంతానం కలగడం భగవంతుడు ఇచ్చిన ఒక వరం, కానీ కొన్ని సమస్యల వల్ల కొందరు సంతాన లేమితో బాధ పడుతూ ఉంటారు. సంతాన లేమితో బాధపడుతున్న వారి కోసం మండల కేంద్రంలోని నార్సింగి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ (చారి హాస్పిటల్)లో శుక్రవారం టీఎస్ఎస్ఓ ఆధ్వర్యంలో ఉచిత ఫెర్టిలిటీ శిబిరం నిర్వహిస్తున్నట్లు టీఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మి నివాస్ తెలిపారు. చారి హాస్పిటల్ వైద్యులైన డాక్టర్ హర్షవర్ధన్, డాక్టర్ జ్యోతిష్మతిల ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. లక్ష్మి నివాస్ మాట్లాడుతూ శిబిరంలో ఉచితంగా స్కానింగ్, పరీక్షలు, మందులు ఇవ్వడంతో పాటు అన్ని రకాల సమస్యలకు అధునాతన వైద్యశాస్త్రంలో అందుబాటులో ఉన్న చికిత్సను రాఘవేంద్ర ఫెర్టిలిటీ సెంటర్ వారి సహకారంతో అందిస్తారని అన్నారు. ఈ సదవకాశాన్ని పట్టణ, మండల ప్రజలు సద్వినియోగ పరుచుకోవాలని లక్ష్మి నివాస్ విజ్ఞప్తి చేశారు.

మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా శ్రీనివాస్ రెడ్డి నియామకం

నవతెలంగాణ-నార్సింగి



కాంగ్రెస్ పార్టీ మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా బక్కన్న శ్రీనివాస్ రెడ్డిని నియమించారు. దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి గురువారం కొంపల్లిలోని తన నివాసంలో మండల కాంగ్రెస్ నాయకుల సమక్షంలో బక్కన్న శ్రీనివాస్ రెడ్డికి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల కిసాన్ కాంగ్రెస్ నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ తన పై నమ్మకం ఉంచి తనకు పదవి భాధ్యత ఇచ్చిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి, మైనంపల్లి హన్మంతరావు, మెదక్ జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు పీ ప్రభాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ గౌడ్, సహకరించిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని, అందరినీ కలుపుకొని ముందుకు సాగుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు బాచి స్వామి, బీసీ సెల్ అధ్యక్షుడు రాజేష్ గౌడ్, ఫిషర్మెన్ అధ్యక్షుడు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పర్యావరణ దినోత్సవం



నవతెలంగాణ-కౌడిపల్లి

ప్రపంచ పర్యావరణ దినోత్సవం కార్యక్రమంలో భాగంగా కృషి విజ్ఞాన కేంద్రం తునికి నందు మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. మొక్కలు నాటడం ద్వారా సుస్థిర వ్యవసాయ మార్గాలను సులభం చేసుకోవచ్చు. అదే విధంగా పర్యావరణాన్ని, భూ సారాన్ని, భూగర్భజలాల్ని జీవ వైవిధ్యాన్ని కాపాడుకోవచ్చని కృషి విజ్ఞాన్ కేంద్రం, శాస్త్రవేత్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు రవి పాల్తియ, ఉదయ్ కుమార్, శ్రీకాంత్, ప్రతాప్ రెడ్డి, ఫెసిలిటేటర్ నరేంద్ర విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

నిరుపేద వధువు వివాహానికి పుస్తె మట్టెలు అందజేత

నవతెలంగాణ-టేక్మాల్



వధువు వివాహానికి మానవతా దృక్పథంతో పుస్తె మట్టెల పంపిణీ చేసి మానవత్వాన్ని చాటుకున్నారు టేక్మాల్ మండలంలోని కాదులూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు గంగి మంజుల రాజేందర్. కాదులూర్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం గంగి ఆశమ్మ తన కూతురు వివాహం చేయడానికి ఎంతో ఇబ్బంది పడుతుందని, తన దృష్టికి రాగానే ఆ నిరుపేద కుటుంబానికి తమ వంతు సహకారంగా ఆ కుటుంబానికి అండగానిలవాలని పూజ వివాహానికి పుస్తె మట్టెలు అందజేయడం జరిగింది. ఎన్ని ఆస్తులు డబ్బులు సంపాదించిన కలగని సంతోషం నిరుపేద కుటుంబాలకు సహాయం చేయడంలో ఎంతో సంతోషం కలుగుతుందన్నారు. కష్టాలలో ఉన్న వారికి మానవత్వంతో సహాయం చేద్దామని పేర్కొన్నారు.

విద్యార్థులు అన్నదమ్ముల్లా మెలగాలి

నవతెలంగాణ-కౌడిపల్లి



కాలేజీలో చదువుతున్న ఫస్ట్ ఇయర్ సెకండ్ ఇయర్ విద్యార్థులు ఒకరికొకరు సహకరించి చదువులో ముందుండే విధంగా, కుటుంబంలో అన్నదమ్ముల విధంగా మెలగాలని మండలంలోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల కళాశాల ప్రిన్సిపల్ హరిబాబు అన్నారు. గురువారం సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు వెల్కమ్ పలికారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ఎస్ఓ జనార్ధన్, ఏటీపీ సుష్మ, డిప్యూటీ వార్డెన్ లక్ష్మణ్, సీనియర్ లెక్చరర్స్ పవన్, విక్రమ్, నిశాంత్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

షరతులు లేకుండా రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయాలి

నవతెలంగాణ-మెదక్ టౌన్

బ్యాంకుల్లో అప్పు ఉన్న ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేయాలని సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో మెదక్ జిల్లా కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే మల్లేశం మాట్లాడుతూ జిల్లాలో చిన్న, సన్నా కారు రైతులు మొత్తం రెండు లక్షల అరవై వేలు కానీ జిల్లాలో రుణమాఫీ చేసిన మొత్తం రైతులు 86 648 మంది రైతులకు రుణమాఫీ జరిగినట్టు వార్తల్లో వచ్చిందని తెలిపారు. జిల్లాలో ఇంకా సుమారుగా 25 వేల మంది రైతులు ఉన్నారని, దరఖాస్తులు ఇచ్చిన ప్రకారము తెలుస్తున్నది అని అన్నారు. జిల్లాలో 25 వేల మంది రైతులు రుణమాఫీ గాక ఇబ్బందులకు గురవుతూ ఆవేదనను దరఖాస్తు రూపంలో వ్యవసాయ శాఖ అధికారులకు విన్నవిస్తున్నారు. ప్రభుత్వం సాకులు చెబుతూ కాలయాపనతో రైతులను మోసానికి గురిచేస్తుందని అన్నారు. ఇప్పటికైనా జిల్లాలోని రైతులకు ఏ షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. దరఖాస్తు చేసుకున్న 25 వేల మందికి 2017లో 16లో తీసుకున్న రైతులకు రెండు లక్షల పైన రుణమున్న రైతులకు కూడా మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రేషన్ కార్డు పేరుతో మాఫీని ఆపడం దారుణం అన్నారు. రైతులు అందరికీ రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది, మాట ప్రకారం ఆ హామీని నెరవేర్చకుండా రైతులను మోసానికి



గురిచేస్తుందని అన్నారు. ఇప్పటికైనా జిల్లాలోని రైతులకు శరతులు లేకుండా రుణమాఫీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఏరియా కమిటీ నాయకులు సిహెచ్ లక్ష గౌడ్, దుర్గా, వెంకటి, రామక్క, సత్యం పాల్గొన్నారు.

పండుగలను ప్రశాంతంగా నిర్వహించాలి

నవతెలంగాణ-నిజాంపేట







మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద స్థానిక ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి పీస్ కమిటీ ఏర్పాటు చేశారు. వినాయక చవితి, మిలాద్- ఉన్-నబి పండగలు ఉన్నందున గ్రామంలోని హిందూ ముస్లింలతో పీస్ కమిటీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలను శాంతియుతంగా పండగ వాతావరణంలో నిర్వహించుకోవాలన్నారు. ఎలాంటి అల్లర్లకు తావివ్వకుండా హిందూ ముస్లింలు అందరూ కలిసి పండుగలను నిర్వడగలను జరుపుకోవాలన్నారు. గ్రామంలో గణేష్ విగ్రహాలను పెట్టడానికి మండపాల నిర్వాహకులు తప్పకుండా పర్మిషన్ తీసుకోవాలని పర్మిషన్ ఫామ్ నింపి ఆన్లైన్లో అప్లై చేసుకోవాలన్నారు. రోడ్లమీద మండపాలను పెట్టరాదని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చిన్నగా మైకులు పెట్టుకోవాలన్నారు. డీజేలకు ఎలాంటి పర్మిషన్ లేదని ఎవరైనా పర్మిషన్ లేకుండా డీజేలు పెట్టినట్లయితే కేసులు నమోదు చేయబడతాయి అన్నారు. మన్నికైన కరెంటు వైర్లను వాడాలని విద్యుత్తు అధికారుల పర్మిషన్తో కరెంటు తీసుకోవాలన్నారు. విగ్రహాలను నిమజ్జనం చేసే తేదీలను కూడా తెలియజేయాలన్నారు. రోడ్లమీద ట్రాక్టర్లను గణేష్ విగ్రహాలను పెట్టి వెళ్లరాదన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ జైపాల్ రెడ్డి, కానిస్టేబుల్ నాగరాజు, విజయ్, కొమ్మట బాబు, వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, వెల్దుర్తి శ్రీకాంత్ గౌడ్, సిద్ధ రాంరెడ్డి, నరేందర్, అబ్దుల్ అజీజ్, పంజా బాబు, రిచి, మావురం రాజు, తరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

రాబోయే వినాయక చవితి పండుగను గ్రామాల్లో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్ఐ శంకర్ పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని ఉత్తలూరు గ్రామంలో గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వినాయక చవితి పండుగ గురించి ముందుగా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వినాయక మండపాలు ఏర్పాటు చేసేవారు తప్పని సరిగా పోలీస్ స్టేషన్లో అనుమతి తీసుకోవాలని వివరించారు. జిల్లాలో పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నందున ఎవరు కూడా డీజే సౌండ్ అను పెట్టడానికి అనుమతి లేదని పేర్కొన్నారు. ఎవరైనా అనుమతి లేకుండా డిజే సౌండ్ పెడితే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసు నమోదు చేసి డీజేలను సీజ్ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తూప్రాన్

గణేష్ మండపం పెట్టాలంటే తప్పని సరిగా పోలీసు వారి అనుమతి తీసుకోవాలని తూప్రాన్ డీఎస్పీ వెంకట్ రెడ్డి తెలిపారు. తూప్రాన్ సబ్ డివిజన్లోని అన్ని మండలాలలో వినాయకుడి మండపాలు ఏర్పాటు చేసేందుకు తప్పని సరిగా అనుమతి తీసుకోవాలని పోలీసులు స్పష్టం చేశారు. ఆగస్టు 27 నుంచి సెప్టెంబర్ 6 వరకు సైట్లో అప్లై చేసుకోవాలని సూచించారు. 2 బాక్స్ టైప్ లౌడ్ స్పీకర్లను మాత్రమే వాడాలని, రాత్రి 10 గం.నుంచి ఉ.6 వరకు వాటిని వినియోగించవద్దని తెలిపారు. పూర్తి వివరాల కోసం సంబంధిత పోలీస్ స్టేషన్‌లో సమాచారం తీసుకోవాలని సూచించారు. తూప్రాన్ మండలానికి చెందినవారు ఎస్ఐ శివానంద్ వద్ద నుంచి సమాచారం తీసుకోగలరన్నారు.మండలంలోని యువజన సంఘాలు, యువకులు,పెద్దలు పోలీసు వారికి సహకరించాలని, తూప్రాన్ మండల ప్రజలకు తూప్రాన్ డిఎస్పి వెంకట్ రెడ్డి, సిఐ రంగకృష్ణ, ఎస్ఐ శివానంద్‌లు సూచించారు.

ఎస్జిఎఫ్ మండల స్థాయి క్రీడలు ప్రారంభం

- ముఖ్యఅతిథిగా డీఈఓ రాధాకిషన్

నవతెలంగాణ-తూప్రాన్



తూప్రాన్ టోల్ ప్లాజా వద్ద ఉన్న తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్లో ఎస్జిఎఫ్ మండల స్థాయి క్రీడలను మెదక్ డీఈవో రాధాకిషన్ ముఖ్య అతిథిగా హాజరై గురువారం ప్రారంభించారు. తెలంగాణ రెసిడెన్షియల్ విద్యార్థులు డీఈఓ రాధా కిషన్‌కు పరేడ్ చేస్తూ ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షు లుగా తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపల్ మురళీ వ్యవహరించారు. ఈ సందర్భంగా డీఈవో రాధాకిషన్ మాట్లాడు తూ విద్యార్థులు జిల్లా,రాష్ట్ర,జాతీయ క్రీడాకారులుగా ఎదగాలన్నారు. విద్యార్థులను తల్లిదండ్రులు ప్రోత్సహిం చాలన్నారు. మొన్నటి వరకు జరిగిన ఒలంపిక్స్ లో భారతదేశానికి ఒక్క బంగారు పతకం రాకపోవడం విద్యార్థులు ఇప్పటినుంచే క్రీడల్లో రాణిస్తే భవిష్యత్తులో జాతీయ స్థాయికి ఎదిగి దేశం తరపున ఆడాలని తూప్రాన్ మండల విద్యాధికారి బుచ్చా నాయక్ మాట్లాడుతూ ఆటల పోటీల్లో గెలుపు ఓటములు సహజమేనన్నారు. గెలిచిన వాళ్ళు ఓడిన వాళ్లతో క్రీడా స్ఫూర్తితో చదువుతోపాటు విద్యార్థులకు క్రీడలు ఎంతో అవసరమని తెలిపారు.పాఠశాల స్థాయిలో విద్యార్థులకు క్రీడలు ప్రాధాన్య అంశంగా భావించాలన్నారు.పాఠశాలల్లో విద్యార్థులకు క్రీడలకు సంబంధించి ఒక ప్రత్యేకమైన పీరియడును ఇచ్చే విధంగా చూస్తామన్నారు.క్రీడలతో శారీరకంగా,భౌతికంగా విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థానం చేరడానికి అవకాశం ఉందన్నారు. క్రీడలతో ఉద్యోగ నియామకాల్లో ప్రత్యేక కోటాను కలిగి ఉండడం క్రీడాకారులకు కలిసివచ్చే అంశం అన్నారు. అండర్ - 14,17 వాలీబాల్ బాలురు,బాలికలకు పోటీల నిర్వహణ కొనసాగింది.బాలుర వాలీబాల్ పోటీలను డీఈవో రాధాకిషన్ వాలీబాల్ సర్వీస్ తో ప్రారంభించి,విద్యార్థులతో పరిచయమ య్యారు. ఎస్జిఎఫ్ క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు జీఎంఆర్ సంస్థ వారు బహుమతులు ప్రదానం చేశారు. జీఎంఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్ వారు బహుమతుల ప్రదానం చేయడం ఎంతో విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాన్ని వెలుగు తీసేందుకు సంస్థ ముందుకు రావడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. .ఈ కార్యక్రమంలో కె.బుచ్చా నాయక్ తూప్రాన్ మండల విద్యాధికారి,జె.వెంకటరమణ ప్రాజెక్టు మేనేజర్ జీఎంఆర్ హైవే,పాఠశాల క్రీడా సమాఖ్య మెదక్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి గంగాల రమేష్,లక్ష్మణ్ రావు మేనేజర్ జీఎంఆర్ హైవే,కె.శ్రీనివాస్ ప్రోగ్రాం ఎగ్జిక్యూటివ్, వరలక్ష్మి ఫౌండేషన్, సత్యం ప్రధానోపాధ్యాయులు జి.ప.ఉ.పా. ఇస్లాంపూర్, వ్యాయామ ఉపాధ్యాయినిలు శ్వేత, సరోజినీ, పిఈటి లు బాలేశ్వర్ శైలెందర్, నవీన్,విద్యార్థులు, విద్యార్థినిలు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ కుటుంబ నిర్ధారణకు సర్వే

- వ్యవసాయ అధికారిని ఝాన్సీ

నవతెలంగాణ-వెల్దుర్తి



రెండు లక్షల రూపాయల రుణమాఫీ కాని రైతుల వివరాలను సేకరిస్తున్నామని మండల వ్యవసాయ శాఖ అధికారిని ఝాన్సీ తెలిపారు. మండల పరిధి మంగళపూర్తి గ్రామంలో రైతు కుటుంబాల మధ్య సభ్యుల వివరాలను సేకరించామన్నారు. రేషన్ కార్డులో పేర్లు లేని రైతులు అర్హత ఉండి రుణమాఫీ కానందున వారికి రుణమాఫీ కావడానికి రైతుల వివరాలను సేకరించి అప్లోడ్ చేస్తామని తెలిపారు. అప్లోడ్ చేసిన రైతుల వివరాలను ప్రభుత్వానికి నివేదించి రుణమాఫీ జరగడానికి అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారిని రైతులు పాల్గొన్నారు.

మాసాయిపేటలో వృద్ధాప్య వైద్య శిబిరం

నవతెలంగాణ-వెల్దుర్తి



ఆయుష్ శాఖ తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ ఆధ్వర్యంలో గురువారం మాసాపేట మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణంలో తహశీల్దార్ ఆయుష్మాన్ శిబిరాన్ని ప్రారంభించారు. వృద్ధాప్య వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని డాక్టర్ పి శ్రీదేవి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. వృద్ధాప్యంలో సాధారణంగా వచ్చే అనారోగ్య సమస్యలకు ఆయుష్ వైద్య విధానాల ద్వారా సులువైన చికిత్స అందజేయడం జరుగుతుందన్నారు. జిరియాట్రిక్స్ క్యాంపు వృద్ధుల కు ప్రత్యేకంగా ఆరోగ్య సంరక్షణ అందించడం జరిగిందన్నారు. వృద్ధుల్లో వ్యాధిని నివారించడం గుర్తించడం చికిత్స చేయడం ద్వారా ఆరోగ్యాన్ని నిలకడగా చేయడం జరుగుతుందన్నారు. ఎక్కువగా మధుమేహం, రక్తపోటు, ముఖాలు నొప్పులు, కీళ్ల నొప్పులు, నడుము నొప్పి, అజీర్తి, కడుపులో మంట, మలబద్ధకం, అర్షమొలలు, దగ్గు, దమ్ము, స్త్రీలకు సంబంధించిన వ్యాధులు మూత్ర సంబంధ వ్యాధులకు మాసాయిపేటలోని ఆయుర్వేదిక్ దావకానకు వచ్చి మందులు వాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కే శ్రీనివాస్ అనిల్ కుమార్ ఫార్మసిస్ట్ మన్సూర్ అలీ పాల్గొన్నారు.

మహిళా శక్తి క్యాంటిన్లలో వికలాంగులకు వాటా ఎక్కడ

- వికలాంగుల సాధికారత కోసం ప్రత్యేక పథకాన్ని ప్రకటించాలి
- పెన్షన్ రూ.6000లకు పెంచి వెంటనే అమలు చేయాలి
- సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలకు వికలాంగులు సిద్ధం కావాలి
- ఎన్‌పిఆర్‌డి రాష్ట్ర కార్యదర్శి యం అడివయ్య



నవతెలంగాణ-మెదక్ టౌన్

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళా శక్తి క్యాంటిన్లలో వికలాంగులకు 5 శాతం కేటాయించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర కార్యదర్శి యం అడివయ్య డిమాండ్ చేశారు. గురువారం వికలాంగుల హక్కుల జాతీయ వేదిక మెదక్ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు ముత్యాలు అధ్యక్షతన మెదక్ పట్టణంలోని కేవల్ కిషన్ భవన్‌లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సంఘం రాష్ట్ర కార్యదర్శి యం అడివయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళ సాధికారతను ప్రోత్సాహించేందుకు మహిళా శక్తి క్యాంటిన్ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం ప్రకారం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో వికలాంగులకు 5 శాతం కేటాయించాలని, ఉన్నప్పటికి మహిళా శక్తి క్యాంటిన్లలో ఎందుకు కేటాయించడం లేదన్నారు. ప్రభుత్వ పథకాల్లో 5 శాతం రిజర్వేషన్ వికలాంగులకు అమలు చేయాలని జీవో నెంబర్ 1 చెప్తున్నప్పటికి అమలు చేయడం లేదన్నారు. మహిళా శక్తి క్యాంటిన్ల ద్వారా సోలార్ ఎనర్జీ ప్రొడక్షన్, ఈవెంట్ మేనేజ్మెంట్, డెకరేషన్, ఫోటోగ్రఫి, మీ సేవా, డైరీ ఫామ్ లాంటి స్కీమ్స్ అమలు చేస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, పర్యటన కేంద్రాలలో మహిళా శక్తి క్యాంటిన్లు ప్రారంభం చేస్తున్నారని తెలిపారు. మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు మాత్రమే మహిళా శక్తి క్యాంటిన్లు కేటాయిస్తూ, వికలాంగులైన మహిళలకు ఎందుకు కేటాయించడం లేదన్నారు. రాష్ట్ర వ్యాపితంగా 150 మహిళా శక్తి క్యాంటిన్లు ప్రారంభిస్తున్నారని, వీటిలో 5 శాతం వికలాంగుల మహిళలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. మహిళా సాధికారత అంటే సకలాంగులైన మహిళల సాధికారత గురించి ఆలోచించడమే కాదని, మహిళా వికలాంగుల సాధికారత గురించి ప్రభుత్వాలు ఆలోచించాలని డిమాండ్ చేశారు. తీవ్ర వైకల్యం కలిగిన వికలాంగులు, వారి కుటుంబ సభ్యులకు రూ.25,000 ప్రత్యేక అలవెన్స్ చెల్లించేలా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం చేయాలని డిమాండ్ చేశారు. వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ కోసం ప్రత్యేక జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ వికలాంగులకు స్వయం ఉపాధి కల్పన కోసం ప్రత్యేక పథకాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వై దుర్గ, రాష్ట్ర కమిటీ సభ్యురాలు బి కవిత, జిల్లా కోశాధికారి జి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు అల్లదుర్గం కిష్టయ్య, భాగ్యమ్మ సహాయ కార్యదర్శి పి శ్రీనివాస్, సంతోష్ జిల్లా కమిటీ సభ్యులు టి కిష్టయ్య, రాజేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

నవ తెలంగాణ మెదక్ టౌన్



గిడుగు రామమూర్తి పంతులు జయంతిని పురస్కరించుకొని గురువారం కళాశాలలో తెలుగు భాషా దినోత్సవాన్ని నిర్వహించినట్టు ప్రిన్సిపల్ డాక్టర్ హుస్సేన్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ హుస్సేన్ మాట్లాడుతూ విద్యార్థుల యొక్క సంపూర్ణ మానసిక వికాసం కేవలం మాతృభాష వల్లనే జరుగుతుందని తెలుగు భాష ఔన్నత్యాన్ని తెలిపారు. తెలుగు శాఖాధిపతి డాక్టర్ వామనమూర్తి మాట్లాడుతూ వ్యవహారిక భాష అమలుకై గిడుగు రామమూర్తి పడిన తపన వివరించారు. నేటి విద్యార్థులకు బడి పలుకుల భాష కాదని పలుకుబడుల భాష అవసరమని పరిపూర్ణ మానసిక వికాసానికి తెలుగు భాషనే ప్రధానమని అన్నారు. అధ్యాపకులు మహేంద్రుల గణపతి, డాక్టర్ మల్లేశం, డాక్టర్ రాజా గౌడ్, వెంకటేశ్వర్లు, వేణుగోపాల్ శర్మ, డాక్టర్ అరుంధతి విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్‌జీటీ మండల కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలో ఎస్‌జీటీ ఉపాధ్యాయులు సమావేశమై ఎస్‌జీటీయు యూనియన్ మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ. ప్రాథమిక పాఠశాలు, ఉపాధ్యా యుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. ప్రాథమిక స్థాయిలో ప్రతి తరగతికి ఒక టీచర్, ఎస్‌జీటీలకు ఎంఎల్‌సీ ఓటు హక్కు, స్కూల్ అసిస్టెంట్, యస్.జీ.టీ ఉపాధ్యాయుల మధ్య వేతనం వ్యత్యాసం తగ్గింపు, ప్రతి పాఠశాలకు ఒక పీఎస్‌హెచ్‌ఎం, వంటి సమస్యలు పరిష్కారం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పరశురాములు, ప్రధాన కార్యదర్శి ఎం దశరథం, మహిళా అధ్యక్షురాలు స్వప్న, ఉపాధ్యక్షురాలు కే సాగరిక, ఆర్థిక కార్యదర్శి పరమేశ్వర్, కార్యదర్శి వినయ్, మహిళా కార్యదర్శు లు దివ్య, దీపిక, భాగ్యలత, పాల్గొన్నారు.

ఒకే పోలింగ్ కేంద్రంలో కుటుంబ సభ్యులందరి ఓట్లు

నవతెలంగాణ-హవేలి ఘనాపూర్



కుటుంబ సభ్యులందరి ఓట్లు ఒకే పోలింగ్ కేంద్రం, వార్డులో ఉండే విధంగా చేపట్టిన (ఓటరు మెర్జింగ్) ప్రక్రియను నూరు శాతం పూర్తి చేస్తామని అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి పార్థసారథి గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహణలో భాగంగా ఓటరు మెర్జింగ్, ఓటరు జాబితా రూపకల్పన, పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు, ఓటరు జాబితా తయారులో అభ్యంతరాలు, పిర్యాదులు తదితర అంశాలపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌కు ఐడిఓసి కార్యాలయం నుంచి జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లాలో 20 మండలాల పరిధిలో 493 గ్రామ పంచాయతిల పరిధిలో 4232 వార్డులున్నట్లు తెలిపారు. వచ్చే నెల 6వ తేదీన ముసాయిదా ఓటరు జాబితా ప్రకటించాల్సి ఉన్నదని, అందువల్ల గ్రామ పంచాయతీ వార్డులు వారిగా కుటుంబ సభ్యుల ఓట్లన్నీ ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండే విధంగా ఓటరు జాభితా మెర్జింగ్ జరుగుతున్నట్లు తెలిపారు. టి.ఈ. పోల్ సాఫ్ట్ వేర్ నందు ఓటరు జాభితా మెర్జింగ్ జరుగుతున్నదని, జిల్లాలో ఇప్పటి వరకు 50 శాతం వరకు ఓటరు జాభితా మెర్జింగ్ పూర్తి చేశామని, మిగిలిన 50 శాతం రానున్న రెండు రోజుల్లోపూర్తి చేస్తామని అన్నారు.సెప్టెంబర్ 6న వార్డుల వారీగా ముసాయిదా ఓటరు జాబితాను ప్రచురించనున్నామని, ఈ జాబితాపై సెప్టెంబర్ 7 నుంచి 13వ తేదీ వరకు అభ్యంతరాలను స్వీకరించనున్నట్లు తెలిపారు. 9వ తేదీన గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో జిల్లాలో సమావేశం నిర్వహించి సూచనలు, సలహాలు స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. సెప్టెంబర్ 21 వ తేదీన వార్డుల వారీగా తుది ఓటరు జాబితా ప్రకటిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య,డిపిఓ యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో వానాకాలం ధాన్యం కొనుగోలు కోసం ముందస్తు ప్రణాళికలు

- ధాన్యం కొనుగోలు సమీక్ష సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

నవ తెలంగాణ-హవేలీ ఘనపూర్



జిల్లాలో వానాకాలం 2024-25 ధాన్యం కొనుగోలు కోసం ముందస్తు ప్రణాళిక కోసం ధాన్యం కొనుగోలు కమిటీతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం మెదక్ ఐడిఓసి కార్యాలయంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ చాంబర్‌లో సంక్షే సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 1,01,966 హెక్టార్లలో వరి ధాన్యం సాగు అయ్యిందని ఈ వానాకాలం సీజన్లో 6,11,795 టన్నుల వరి ధాన్యం వచ్చే అవకాశం ఉందని, అన్నారు. ఇందులో 2,67,203 టన్నుల సన్న ధాన్యం 3,44,592 టన్నుల దొడ్డు ధాన్యం వచ్చే అవకాశం ఉందని జిల్లా వ్యవసాయ అధికారి ద్వారా అంచనా వేశామని తెలిపారు. రైతుల సొంత అవసరాలు, విత్తనాల కోసం ఇతర ట్రేడర్ల కొనుగోలు పోను దాదాపు 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉంటుందని, దీనికి తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. వచ్చే సీజన్‌కి ఒక కోటి గోనె సంచులు అవసరం అవుతాయని ఇప్పటికీ 50 లక్షల గోనె సంచులు అందుభాటులో ఉన్నాయని జిల్లా మేనేజర్ సివిల్ సప్లయిస్ కమిటీ దృష్టికి తీసుకువచ్చినట్లు వివరించారు మిగిలా గోనె సంచుల కోసం ఇండెంట్ పెడతామని తెలిపారు. జిల్లాలో 400 వరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని అందుకు అవసరం అగు కొనుగోలు కేంద్రాల సామాగ్రిని సమకూర్చాలని జిల్లా మార్కెటింగ్ అధికారి ఆదేశించారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేందుకు అధికారులు కృషి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా గ్రామీణా భివృద్ధి అధికారి శ్రీనివాస రావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవింద్, జిల్లా సహకార అధికారి కరుణా, జిల్లా పౌర సరఫరాల అధికారి సురేశ్ రెడ్డి, జిల్లా మేనేజర్ పౌర సరఫరాలు హరికృష్ణ, మార్కెటింగ్ అధికారి నాగరాజు పాల్గొన్నారు.

నవతెలంగాణ
4
సిద్దిపేట
శుక్రవారం | 30 ఆగస్టు 2024 | www.navatelangana.com

ఎస్జీటీలు అందరూ ఒకే తాటి పైకి రావాలి



నవతెలంగాణ-వర్గల్

దశాబ్దాలుగా అణచివేతకు గురి కాబడుతున్న సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు అందరూ తమ సమస్యల పరిష్కారం కోసం ఏక తాటి పైకి రావాలని ఎస్జీటీయూ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు సంకినేని మధుసూదన్ రావు, రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మహిపాల్ రెడ్డి, వెంకటేశం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వర్గల్ మండల ఎస్జీటీ ఉపాధ్యాయుల సర్వ సభ్య సమావేశం గౌరారంలో జరిగింది. ఈ సమావేశం కి వారు ముఖ్య అతిథులుగా హాజరు అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ప్రాథమిక పాఠశాలకు హెచ్ఎం పోస్టులు మంజూరు చేయాలని, వేతన వ్యత్యాసం సరి చేయాలని, ప్రతి ప్రాథమిక పాఠశాలకు కనీసం ముగ్గురు ఉపాధ్యాయులు ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వర్గల్ మండల కమిటీ ఎన్నిక జరిగింది. ఎస్జీటీ యూనియన్ మండల కమిటీని జిల్లా అధ్యక్షులు శ్రీ రామ్ శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి వేణు అధ్యక్షులుగా డి.శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శిగా మొహినుద్దీన్, కోశాధికారిమారుతి, ఉపాధ్యక్షులుగా వీణ, శారద, సంతోష్, నాగరాజు, కార్యదర్శులుగా ఎన్. శైలజ, రాజు, కొలను రాజు ఎన్నికయ్యారు

గజ్వేల్లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తాం



- పట్టణ అధ్యక్షులు మొనగారి రాజు

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తామని పట్టణ అధ్యక్షులు మొనగారి రాజు అన్నారు. నవతెలంగాణతో ఆయన మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నర్సారెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ స్థానిక సంస్థల ఎన్నికల వరకు మరింత బలోపే తం అవుతుందన్నారు. 6 గ్యారంటీలు పూర్తిస్థాయిలో అమ లు ప్రయత్నాలు జరుగుతున్నా యని వాటిని మున్సిపల్ పరిధిలో సంక్షేమ పథకాలు అందిం చేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తా మని విశ్వాసం వ్యక్తం చేశారు. రైతు రుణమాఫీ రైతుల్లో మంచి స్పందన తీసుకొచ్చిందని అన్నారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా రైతు రుణమాఫీ చేయలేదని ముఖ్యమంత్రి ఆగస్టు 15 లోపు మూడు విడుదల రుణమాఫీ చేసినట్లు గుర్తు చేశారు. రైతు సంక్షేమానికి ఎంతో కృషి చేస్తున్నామని చెప్పారు. గజ్వేల్ పట్టణంలో ఇల్లు లేని పేదలకు ఇండ్లు ఇచ్చేందుకు మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వం పేదలను మోసం చేసిందని పేర్కొన్నారు.

ఘనంగా పూజల హరికృష్ణ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఆయనను కలసి శుభాకాంక్షలు తెలిపారు. భారీ కేక్ కట్ చేశారు. ఇలాంటి పుట్టినా రోజులు మరి ఎన్నో చేసుకొని, ఉన్నతస్థాయికి ఏదుగాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అధ్యక్షులు అత్తు ఇమామ్, టీపీసీసీ సెక్రెటరీ గంప మహేందర్, జిల్లా మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షులు బొమ్మల యాదగిరి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు లక్ష్మి, ప్రభుత్వ జీపి జీవన్ రెడ్డి, కౌన్సిలర్ బుచ్చిరెడ్డి, మండలాల అధ్యక్షులు తప్పెట శంకర్, అంజిరెడ్డి, రాములు , సీనియర్ కాంగ్రెస్ నాయకులు సతీష్, పూజల గోపికృష్ణ, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

తెలుగు భాషకు గిడుగు రామ్మూర్తి సేవలు ఏనలేనివి



నవతెలంగాణ-రాయపోల్:

తెలుగు భాష అభివృద్ధికి గిడుగు రామ్మూర్తి ఎనలేని సేవలు చేశారని వడ్డేపల్లి జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్ర య్య అన్నారు. గురువారం రాయపోల్ మండలం వడ్డేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు భాష దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. గిడుగు రామ్మూర్తి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రయ్య మాట్లాడుతూ తెలుగు వాడుక భాషలో పాఠ్య పుస్తకాలు పత్రికలు రావడానికి ఆనాడు గిడుగు రామ్మూర్తి గారు చేసిన వాడుక భాష ఉద్యమం ఫలితమే అని తెలిపారు. తెలుగు భాష అమ్మ భాష కాబట్టి తెలుగు యొక్క గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. తెలుగులో నాలుగు రకాల మాండలికాలు ఉన్నాయని అందరికీ ఆమోదయోగ్యమైన వాడుక భాషను తీసుకురావడానికి గిడుగు రామ్మూర్తి చేసిన వ్యవహారిక భాష ఉద్యమం తీరును పిల్లలకు అర్థమయ్యే విధంగా విద్యార్థులకు తెలపడం జరిగిందన్నారు. వ్యవహారిక భాష యొక్క గొప్పతనం గిడుగు రామ్మూర్తి చేసిన ఉద్యమ ఫలితమే అన్నారు. విద్యార్థులకు క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించామని తెలుగు భాష యొక్క గొప్పతనాన్ని పాట రూపంలో ప్రదర్శించారు. అలాగే తెలుగు వ్యాకరణాంశాలు ప్రాథమిక స్థాయిలో ఉండే భాషాభాగాలు, శతకాలు, సామెతలు, శతక కర్తలు, కథల గురించి విద్యార్థులు చార్టుల ద్వారా ప్రదర్శించడం జరిగింది అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సుధాకర్ రెడ్డి, రజిని, సుధాకర్ ,ఇంద్రసేనారెడ్డి, వరప్రసాద్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో వృద్ధాప్య ఉచిత వైద్య శిబిరం



- డాక్టర్ నజియా ఫిర్దోస్

నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు మండల కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 31న గ్రామపంచాయతీ కార్యాలయంలో వృద్ధప్య ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నట్లు డాక్టర్ నజియా ఫిర్దోస్ గురువారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాని కి వచ్చే వారు 40 ఏళ్ల పైబడిన వృద్ధులు రావాలని కోరారు. ఉచిత వైద్య శిబిరం లో మధుమేహం, రక్తపోటు, మోకాళ్ల నొప్పులు, కీళ్ల నొప్పులు, నడుము నొప్పి ,అజీర్తి, కడుపులో మంట, మలబద్దకం, అర్షమొలలు, దగ్గు, దమ్ము, స్త్రీ వ్యాధులు, మూత్ర సంబంధిత వ్యాధులకు, వైద్య పరీక్షలు చేసి మందులు ఇవ్వను న్నట్లు ఆమె తెలిపారు. అవకాశాన్ని వృద్ధులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.


31న "బాట ముచ్చట" పుస్తక ఆవిష్కరణ



నవతెలంగాణ-గజ్వేల్

ఈనెల 31న బాట ముచ్చట పుస్తక ఆవిష్క రణ కార్యక్రమం సిద్దిపేట లో ప్రెస్ క్లబ్ లో నిర్వహిస్తున్నట్లు టీపీటీఎఫ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు రామచంద్రం, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాజు తెలిపారు. గురువారం స్థానిక ఉపాధ్యాయ సంఘం కార్యాలయంలో వారు కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్రాంతి మండల విద్యాధికారి మల్లారెడ్డి రచించిన బాట ముచ్చట కార్యక్రమానికి ఉపాధ్యాయులు హాజరై విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. విద్యా అభిమానులు కవులు, కళాకారులు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిలింగ్ సభ్యులు ఎల్లయ్య, మల్లయ్య, శ్రీనివాస్, మండల సంఘం నాయకులు సత్తయ్య నరసయ్య, విద్యాసాగర్, తాళ్ల నాగరాజు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.


దళితుల బోనాలను అడ్డుకోవడం తగదు



నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని శివారు వెంకటాపూర్ గ్రామంలో ఈ నెల 24న జరిగిన బోనాల పండుగ సందర్భంగా గ్రామం లోని ఎస్సీ వర్గానికి , ఇతర కులం వారికి జరిగిన తగాదాను వివరంగా తెలుసుకొని పరిష్కార మార్గం కొరకు ఈరోజు గజ్వేల్ ప్రాంతం హైందవ సోదరులు గ్రామాన్ని సందర్శించారు. గ్రామ పెద్దలతో మాట్లాడే ప్రయత్నం చెయ్యగా వారు అప్పటికే ఒక ఒప్పందానికి వచ్చారని తెలుసుకొని గ్రామస్థులతో ఆ గ్రామ కుల పెద్దలు, ఎస్సీ వర్గానికి చెందిన పెద్దల సమక్షంలో భవిష్యత్తులో ఇలాంటి సంఘటన జరిగిందన్నారు. హిందూ సమాజానికి ఇబ్బందిగా మారుతుందని వారికి తెలియజేసి ఒక మంచి వాతావరణం లో మనమంతా హైందవ . ముందుకు తీసుకెళ్లే విధంగా ఈ గ్రామం నుండే పునాదిరాయి పడాలన్నారు. వాళ్ళందరికీ వివరించి తగాధకు కారణమైనటువంటి ఎల్లమ్మ , దుర్గమ్మ దేవాలయాలకు వెళ్లి దర్శనం చేసుకోవడం జరిగిందని, గ్రామం లో జరిగిన సంఘటనను తెలుసుకొని తమ గ్రామానికి హైందవ సోదరులు విచ్చేసినందుకు గ్రామస్తులు అందరూ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళ్యాణ్ కార్ నర్సింగరావు, బలకుమార్,తుమ్మల తిరుపతి, శివారు వేంకటాపూర్ గ్రామస్థులు, తదితరులున్నారు.

అర్హులైన రైతులకు ప్రభుత్వం రుణమాఫీ అందజేస్తుంది



- వ్యవసాయ అధికారి మల్లేశం

నవతెలంగాణ-మిరుదొడ్డి

అర్హులైన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ అందజేస్తుం దని వ్యవసాయ అధికారి మల్లేశం అన్నారు. రెండు లక్షల లోపు రుణాలు మాఫీ కానీ రైతుల కుటుంబ నిర్ధారణ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. మిరుదొడ్డి మండలం అల్వాల గ్రామంలో కుటుంబ నిర్ధారణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. మిరుదొడ్డి మండల వ్యాప్తంగా 351 మంది రైతు కుటుంబాల నిర్ధారణ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి రైతు కుటుంబానికి వ్యవసాయ విస్తీర్ణ అధికారుల సమాచారాన్ని అందించడం జరిగిందని తెలిపారు. అర్హులైన ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల రుణమాఫీ కావడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరు వ్యవసాయ అధికారులకు సహకరించి రుణమాఫీ పొందాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం సూచించిన విధంగా యాప్ ద్వారా రుణాలు మాఫీ కానీ రైతు కుటుంబ సభ్యుల వివరాలను నమోదు చేయడం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులతో పాటు వివిధ పార్టీల నాయకులు పలువురు పాల్గొన్నారు.

మద్దూరు ఆసుపత్రిలో అన్నీ సమస్యలే..

- శిధిలావస్థలో ఆసుపత్రి భవనం
- మరమ్మతులు చేయని కాంట్రాక్టర్, పట్టించుకోని డాక్టర్
- ఆసుపత్రిలో టాయిలెట్స్‌కు నీరు నిల్
- ఇబ్బందులు పడుతున్న సిబ్బంది, రోగులు






నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమస్యలు తీవ్రంగా మారాయి. మండల కేంద్రంలో ఉన్న ఆరోగ్య కేంద్రానికి మరమ్మత్తులు చేయించేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిన సదర్ కాంట్రాక్టర్ మరమ్మతులు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్న ఆరోగ్య కేంద్రం డాక్టర్ రజిత సదర్ కాంట్రాక్టర్‌తో మరమ్మతులు చేయించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఆసుపత్రిలో కనీస సౌకర్యాలు లేక సిబ్బంది, రోగులు, అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఆసుపత్రిలో కనీసం నీటి సౌకర్యం లేకపోవడంతో ఆసుపత్రికి వచ్చే రోగులు టాయిలెట్స్ కి వెళ్లాలంటే అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఆసుపత్రిలో ఉన్న టాయిలెట్స్ పూర్తిగా చెత్తాచెదారంతో నిండి ఉన్నాయి. సీజనల్ వ్యాధులు కావడంతో ఆసుపత్రికి పెద్ద సంఖ్యలో రోగులు వస్తున్నారని, ఆసుపత్రిలో కనీస సౌకర్యాలు లేక రోగులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని. మండల ప్రజలు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని ఆస్పత్రిలో ఉన్న సమస్యలను పరిష్కరించి. కాంట్రాక్టర్‌తో ఆసుపత్రి మరమ్మత్తుల పనులు చేయించాలని ఆసుపత్రి సమస్యలు పట్టించుకోని డాక్టర్ పై జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

కాంట్రాక్టర్ , డాక్టర్ పై చర్యలు తీసుకోవాలి



మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిన సదర్ కాంట్రాక్టర్ కాంట్రాక్ట్ తీసుకొని ఆస్పత్రిలో ఇసుక పోసి మరమ్మతులు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నాడని తెలిపారు. కాంట్రాక్టర్ తో ఆస్పత్రి మరమ్మతులు చేయించడంలో డాక్టర్ రజిత పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. వర్షాకాలం సందర్భంగా గ్రామాలలో డెంగ్యూ, మలేరియా, వ్యాధులతో ప్రజలు అనేక మంది రోగాల బారిన పడి ఆసుపత్రికి వస్తే ఆసుపత్రిలో తీరా కనీస సౌకర్యాలు లేక రోగులు సిబ్బంది ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఆసుపత్రి మరమ్మతులు చేయని కాంట్రాక్టర్ పై పట్టించుకోని డాక్టర్ పై జిల్లా అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

-సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఆలేటి యాదగిరి

గజ్వేల్ ప్రజ్ఞాపూర్‌లో వీధి కుక్కలు పట్టివేత

- కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు

నవతెలంగాణ-గజ్వేల్

గత కొన్ని నెలలుగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చాలా ఉన్నందున ఇట్టి విషయం మున్సిపల్ పాలవర్గం నిర్ణయం తీసుకొని కార్యాచరణ చేపట్టడం జరిగింది. మున్సిపాలిటీ పరిదిలోని 1వ, 8వ, 9వ, 10వ వార్డుల్లో గురువారం యనిమల్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్, మున్సిపల్ సిబ్బంది ఆధ్వర్యంలో వీధి కుక్కల నియంత్రణ కార్యాచరణ ప్రారంభించారు. ఈ సందర్భంగామున్సిపల్ చైర్మెన్ రాజమౌళి, మున్సిపల్ కమిషనర్ నర్సయ్య మాట్లాడుతూ వీది కుక్కల పట్ల జాగ్రత్త గా ఉండాలని,కుక్క కాటుకు గురైతే వెంటనే డాక్టరును సంప్రదించి చికిత్స తీసుకోవాలని అన్నారు. వీది కుక్కల నియంత్రణ కోసం మున్సిపల్ సిబ్బంది యనిమల్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో వీధి కుక్కలకు అవసరమగు టీకాతో పాటు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. వీధి కుక్కల నియంత్రణ కార్యక్రమం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో పరిదిలోని 20 వార్డులో జరుగుతుందని అని అన్నారు. కావున పట్టణ ప్రజలందరూ సహకరించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ జక్కి ఉద్దీన్, కౌన్సిలర్స్ రహీమ్, గంగిశెట్టి చందన రవీందర్, మామిడి విద్యారాణి శ్రీధర్, బొగ్గుల చందు, సానిటరీ ఇన్స్పెక్టర్ రవీందర్, నాయకులు, వార్డ్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



ఆడపడుచుల ఆకాంక్షలను భగవంతుడు నెరవేర్చాలి

- గిరిజన మహిళలతో నృత్యం చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

తీజ్ ఉత్సవాలలో భాగంగా కుటుంబం బాగుండాలని, మంచి భర్త రావాలని ఏ ఆకాంక్షతో ఆడపడుచులు నవధాన్యాలతో నారు పోసి తొమ్మిది రోజులు ప్రత్యేక దీక్ష చేస్తున్నారో వారి ఆకాంక్షను ఆ భగవంతుడు నెరవేర్చాలని కోరుకుంటున్నానని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం హుస్నాబాద్ పట్టణంలో గిరిజనులు నిర్వహించిన తీజ్ ఉత్సవాలలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. తీజ్ ఉత్సవాలలో బంజారా మహిళలతో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ నృత్యం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గిరిజన తండాల్లో సౌకర్యాలు లేక విద్యకు దూరంగా ఉన్న వారిపట్ల రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందన్నారు. 1978లో అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ తెచ్చిన రిజర్వేషన్లతోనే గిరిజనులు అనేక ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందారన్నారు. సమృద్ధిగా వర్షాలు కురువాలని పాడి పంటలతో రైతులు సుభిక్షంగాఉండాలన్నారు. దేశ వ్యాప్తంగా 12 కోట్ల మంది గిరిజనులు ఒకే భాష మాట్లాడుతున్నారని, తండలపై సిబిబి ప్రత్యేక శ్రద్ధ చూపుతుందన్నారు. విద్యకు దూరంగా ఉండి గిరిజన తండాల్లో ఉన్న వారిపై ప్రత్యేక శ్రద్ధ చూపి వారికి విద్యను అందిస్తామని పేర్కొన్నారు. ఇంకా వెనుకబడిన తండాలు, సౌకర్యాలు లేక చదువుకు దూరంగా గిరిజనులు ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుక రావాలని కోరారు.

చెరువుల్లో చేప పిల్లలు వేయడానికి టెండర్ల ప్రక్రియ పూర్తి

- సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో పంపిణీకి ఏర్పాట్లు
- జిల్లాలో గతంలో 1715 జలాశయాలలో చేప పిల్లలు పెంపకం



నవతెలంగాణ-సిద్దిపేట

బెస్తవారు, ముదిరాజులు, చేపలు అమ్ముకొని బ్రతికేవారు చెరువులో ప్రభుత్వం వేసే చేప పిల్లల కోసం ఎదురుచూస్తున్నారు. జిల్లావ్యాప్తంగా గత ఏడాది 1715 చెరువులు, కుంటలు, రిజర్వాయర్లలో ఉచితంగా చేప పిల్లలను ప్రభుత్వం వేసింది. కానీ ఈ ఏడాది ప్రభుత్వం చేప పిల్లల పంపిణీ విషయంలో అలస్యంగా నిర్ణయం తీసుకోవడంతో, టెండర్ వేయడానికి టెండర్ దారులు ముందుకు రాకపోవడంతో చేప పిల్లల పంపిణీ ఆలస్యం అవుతున్నది. ప్రతి ఏడాది మే, జూన్ నెలలో చేప పిల్ల పంపిణీకి ప్రభుత్వం టెండర్లను పిలిపించేది. రెండు మూడు దఫలుగా టెండర్ వేసిన వారితో ప్రభుత్వం, అధికారులు చర్చలు జరిపి, చేపలు పంపడానికి వారి వద్ద సీడ్ ఉందో లేదో చూసి, వారికి అనుమతులు ఇచ్చేది. ఆగస్టు, సెప్టెంబర్ నెలలో చేప పిల్లల పంపిణీ జరిగేది. కానీ ఈ ఏడాది జూలై 15 - 23 వరకు టెండర్లు పిలవగా ఎవరు కూడా టెండర్లు వేయకపోవడంతో, జూలై 23 నుంచి ఆగస్టు 2 వరకు మరో దఫా టెండర్లు పిలిచారు. ఇప్పుడు కూడా ఎవరు కూడా ముందుకు రాకపోవడంతో, దీంతో ప్రభుత్వం మూడోసారి ఆగస్టు 2 నుంచి 13 వరకు టెండర్లు పిలవగా ఈసారి ఇద్దరు మాత్రం టెండర్లు వేశారు. ఇద్దరు టెండర్ దారుల చేప పిల్లల ఉత్పత్తి చేసే కేంద్రాలను అధికారులు రెండు దఫాలుగా పరిశీలించారు. టెండర్లను సెప్టెంబర్ మొదటి వారంలో ఓపెన్ చేసి తక్కువ బిడ్ చేసిన వారికి ప్రభుత్వం చేప పిల్లల పంపిణీ అప్పగించనుంది. సెప్టెంబర్ రెండోవారం లేదా అక్టోబర్ నెలలో చేప పిల్లల పంపిణీ ప్రభుత్వం చేసునున్నట్లు తెలుస్తుంది.

జిల్లా జలాశయాలు...

జిల్లాలో చేపల పెంపకానికి చెరువులు, కుంటలు, రిజర్వాయర్లు సుమారు 2000 వరకు ఉన్నాయి. కానీ గత ఏడాది 1715 జలాశయాలకు చేపలను ప్రభుత్వం సబ్సిడీపై పంపిణీ చేసింది. 1468 కుంటలు, చిన్న చెరువులు ఉండగా, 247 పెద్ద చెరువులు, రిజర్వాయర్లు ఉన్నాయి. 1468 జలాశయాలకు 1,78,70,943 చేప పిల్లలు అవసరం కాగా, 247 జలాశయాలకు 2,63,84,392 చేప పిల్లలు అవసరం. జిల్లా వ్యాప్తంగా 1715 జలాశయాలకు 4,42,55, 335 చేప పిల్లలు అవసరం కానున్నాయి. వీటిని ప్రభుత్వం ఉచితంగా అందించనుంది.

సెప్టెంబర్ నెలలో పంపిణీకి ఏర్పాట్లు



చేప పిల్లల పంపిణీకి టెండర్లు పిలవడం జరిగింది, ఇద్దరు టెండర్లు వేశారు. ప్రభుత్వ సూచనలను మెరుగు వాటిని ఓపెన్ చేసి, తక్కువ ధర కేటాయించిన సంస్థకు చేప పిల్లల పంపిణీ అప్పగిస్తాం. సెప్టెంబర్ నెలలో చేప పిల్లల పంపిణీ చేసే అవకాశం ఉన్నది.

-వరదారెడ్డి, జిల్లా మత్స్యశాఖ అధికారి

మేలు రకం జాతి పశు సంపదతోనే రైతుల ఆర్థికాభివృద్ధి

- పశుగణాభివృద్ధి సంస్థ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ రాంజీ



నవతెలంగాణ- గజ్వేల్

రైతులను ఆర్థికంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం పశువుల ఆరోగ్య పరిరక్షణతో పాటు మేలురకం జాతి పశు సంపద పునరుత్పత్తి లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నట్లు, ఉమ్మడి మెదక్ జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ కార్యనిర్వహణాధికారి డాక్టర్ రాంజీ పేర్కొన్నారు. గురువారం గజ్వేల్ లోని ప్రాంతీయ పశువైద్య కార్యాలయంలో గోపాలమిత్రలు, పశువైద్య సిబ్బందికి అవగాహన కల్పించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రీయ గోకుల్ మిషన్ ద్వారా గేదెలు, ఆవులకు మేలు జాతి లింగ నిర్ధారిత వీర్యం ఉపయోగించి ఆడ(పెయ్య) దూడలను ఉత్పత్తి చేయాలన్నదే సర్కార్ లక్ష్యమని స్పష్టం చేశారు. నూతన సాంకేతికను రైతు ముంగిట చేర్చి మేలు జాతి పశువుల సంఖ్య పెంపుదలతో పాల ఉత్పత్తి, పాడి రైతుల ఆదాయం పెంచడడం చేస్తున్నట్లు తెలిపారు. మేలు జాతి ఆడదూడలను ఉత్పత్తి చేసే వీర్య కణాలను ఎదకు వచ్చిన పశువులకు అందిస్తున్నట్లు చెప్పారు. పునరుత్పత్తి కోసం రైతులకు సబ్సిడీపై లింగ నిర్ధారిత వీర్యం ఇంజక్షన్లు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ మేలు జాతి లింగ నిర్ధారిత వీర్యం రూ.675 విలువ చేస్తుండగా, ప్రభుత్వం రూ. 425 సబ్సిడీ ఇస్తోందని, ఇందులో కేవలం రూ. 250 రైతు భాగస్వామ్యం అవసరమని అన్నారు. అయితే 100 శాతం ఆడ గేదెలు, ఆవు దూడల ఉత్పత్తి లక్ష్యంగా చర్యలు తీసుకుంటుండగా, ఇందులో గోపాల మిత్రలు, పారా సిబ్బంది, పశుసంవర్ధక శాఖ అధికారుల పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. ఈ ఐదేళ్లపాటు ఈ పథకాన్ని ప్రభుత్వం కొనసాగించనుండగా, రైతులు వరంగా భావించి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కాగా ఆడ దూడల గణనీయ ఉత్పత్తి ప్రభుత్వ అంతిమ లక్ష్యమని, ఇందులో పాడి రైతుకు అన్ని రకాలుగా సహకరిస్తూ సంపూర్ణ సహకారం తీసుకుంటామని వివరించారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సహాయ సంచాలకులు డాక్టర్ రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

షరతులు లేకుండా రెండు లక్షల రుణమాఫీ చేయాలి

- సీపీఐ(ఎం) రైతు సంఘం మండల కమిటీ డిమాండ్



నవతెలంగాణ-కొండపాక

రుణమాఫీకి ఎలాంటి షరతులు లేకుండా రైతాంగానికి రెండు లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేయాలని సీపీఐ(ఎం), తెలంగాణ రైతు సంఘం కొండపాక మండల కమిటీ ఆధ్వర్యంలో కార్యాలయం ముందు గురువారం ధర్నా నిర్వహించి తహసిల్దార్ దిలీప్ నాయక్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అమ్ముల బాల్ నర్సయ్య రైతుసంఘం మండల కార్యదర్శి ముడోజు కనకచారి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా రెండు లక్షలు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి అయినా కూడా ఇంకా అనేక మంది రైతులకు రుణమాఫీ అందలేదని విమర్శించారు. ఇంకా రూ.13 వేల కోట్ల రైతాంగానికి మాఫీ చేయాల్సి ఉందని రెండు లక్షల పైన అప్పు ఉన్న రైతులకు నేటికీ మాఫీ చేయలేదని అంతకన్నా తక్కువ ఉన్న రైతాంగాన్ని కూడా అనేక రకాలుగా సాంకేతిక కారణాలతో మాఫీ కాలేదని రైతాంగానికి మాఫీ కాకపోవడంతో ఆందోళన చెందుతున్నారని తక్షణమే ఎలాంటి షరతులు లేకుండా రెండు లక్షల రుణమాఫీ వెంటనే చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు మాఫీకి అన్ని రకాల అర్హతలు ఉన్న ఆధార్ కార్డులో తప్పులు ఉన్నాయని బ్యాంకు రుణ ఖాతాలో తప్పులు ఉన్నాయని వేరే వారికి ఆధార్ కార్డు లింక్ అయిందని కుటుంబంలో ఎక్కువ ఉన్నారని పాస్ పుస్తకంలో తప్పు ఉందని పలు రకాల సాంకేతిక కారణాలు రావడంతో లక్షలాది మందికి మాఫీ కాలేదని వీటన్నిటిని సరిచేసి ఈ నెల చివరి వరకు మాఫీ చేసి రైతులను రుణ విముక్తులను చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బద్దిపడే కృష్ణారెడ్డి కనకచారి జిల్లా నాయకులు అమ్ముల బాల్ నర్సయ్య, నర్ర ప్రతాప్ రెడ్డి, రవీంద్ర చారి, బోడిగం చంద్రారెడ్డి, దొమ్మటరోడ్డ బెల్లమయ్య, కొమురయ్య రైతులు,తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు



నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

ఎలాంటి షరతులు లేకుండా రైతాంగానికి రెండు లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు గురువారం రోజు ధర్నా చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా రెండు లక్షలు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి రాష్ట్రవ్యాప్తంగా దాదాపుగా 55 శాతం మంది రైతులకు రుణమాఫీ అందలేదని విమర్శించారు. రైతుల వ్యవసాయ రుణాలు రూ.31 వేల కోట్లు మాఫీ చేస్తామని ప్రకటించి బడ్జెట్లో రూ.26 వేల కోట్లు కేటాయించి కేవలం రూ.17, 933 కోట్ల మాఫీ చేశారని ఇంకా రూ.13వేల కోట్ల రైతాంగానికి మాఫీ చేయాల్సి ఉందని, మాఫీ కాకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని తక్షణమే ఎలాంటి షరతులు లేకుండా రెండు లక్షల రుణమాఫీ వెంటనే చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు మాఫీకి అన్ని రకాల అర్హతలు ఉన్న అనేక రకాల సాంకేతిక కారణాలు రావడంతో లక్షలాది మందికి మాఫీ కాలేదని, ఈ నెల చివరి వరకు మాఫీ చేసి రైతులను రుణ విముక్తులను చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రుణమాఫీ అయ్యేంతవరకు దశలవారీగా జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామనిహెచ్చరించారు. ధర్నా అనంతరం కలెక్టరేట్ ఏవోకి వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బద్దిపడే కృష్ణారెడ్డి కనకచారి జిల్లా నాయకులు అమ్ముల బాల నర్సయ్య ప్రతాప్ రెడ్డి, రైతులు, తదితరులు పాల్గొన్నారు

పబ్లిక్ టాయిలెట్స్ కంపు కంపు

- నిర్వహణ లేక అధ్వానం





నవతెలంగాణ-దుబ్బాక

పట్టణంలో పబ్లిక్ టాయిలెట్స్ మెయింటెనెన్స్ పట్లమున్సిపల్ అధికారుల పర్యవేక్షణ కొరవడింది.పారిశుద్ధ్య చర్యలు సరిగా లేకపోవడంతో పబ్లిక్ టాయిలెట్స్ అధ్వానంగా తయారై అపరిశుభ్ర వాతావరణాన్ని తలపిస్తున్నాయి.ఈ టాయిలెట్స్ లోపలా వెలుపలా కంపు కొడుతున్నాయి. టాయిలెట్స్ పరిసరాల వద్ద పిచ్చి మొక్కలు,గడ్డి ఏపుగా పెరగడంతో విషపురుగులు ఉంటాయన్న భయాందోళనను కలిగిస్తున్నాయి. 20 వార్డులు సుమారు 30 వేల జనాభా కలిగి ఉన్న సిద్దిపేట జిల్లా దుబ్బాక మున్సిపల్ కేంద్రంలోని 12వ వార్డులో పెద్ద చెరువు కట్ట, 16 వ వార్డు లోని రామసముద్రం చెరువు కట్టపై గతంలోనే అల్ట్రా మోడ్రన్ టాయిలెట్ రూ.10 లక్షల వ్యయంతో ఏర్పాటు చేయడం జరిగింది. రూ.లక్షలు వెచ్చించి నిర్మించిన పబ్లిక్ టాయిలెట్ల వద్ద శుభ్రత లేకపోవడం వల్ల ప్రజలు వినియోగించుకోవడానికి ఆసక్తి చూపడం లేదు. ఈ టాయిలెట్లను వినియోగించుకోవాలంటే ప్రజలు జంకుతున్నారు. పురుషులైతే ఎక్కడో ఒకచోట కాస్త చోటు కనిపిస్తే అక్కడ కానిస్తున్నారు. ఇక మహిళల పరిస్థితి అయితే చెప్పనక్కర్లేదు. మహిళలు ఆ టాయిలెట్లను ఉపయోగించుకోలేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. పబ్లిక్ టాయిలెట్ల నిర్వహణ తీరు సరిగా లేదని అసహనం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి ఇదివరకే ఉన్న వాటిని శుభ్రం చేయించి వాటి నిర్వాహణ బాధ్యతల్ని చూడాలని అలాగే ప్రస్తుత జనాభా రద్దీకి అనుకూలంగా పట్టణంలో పలుచోట్ల మరిన్ని నూతన టాయిలెట్లను ఏర్పాటు చేయాలని పట్టణ ప్రజల కోరుతున్నారు.

సాఫ్ట్ బాల్ పోటీలకు సిద్దిపేట జిల్లా క్రీడాకారిణి ఎంపిక



నవతెలంగాణ-సిద్దిపేట

అక్టోబర్ 14నుంచి 19 వరకు తైపీలో జరగనున్న 4వ ఆసియా విశ్వవిద్యాలయాల సాఫ్ట్ బాల్ పోటీలలో పాల్గొనే భారత మహిళల సాఫ్ట్ బాల్ జట్టు కు జిల్లా క్రీడాకారిణి వైష్ణవి ఎంపికైనట్లు జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు నేతి కైలాసం తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ గత నెల 29 నుంచి 31 వరకు మహారాష్ట్ర లోని ఔరంగాబాద్‌లో జరిగిన జాతీయ జట్టు ఎంపిక ప్రక్రియలో ఉత్తమ ప్రతిభ కనబరిచి భారత జట్టుకు ఎంపికైనట్లు తెలిపారు. వైష్ణవి ఇప్పటికే పలు సార్లు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలలో విశేష ప్రతిభ కనబరిచి, జిల్లా, రాష్ట్ర జట్టు కు మంచి గుర్తింపు తెచ్చిపెట్టిందని తెలిపారు. అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనడానికి ఆమెకు రూ.25 వేలు ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. అంతర్జాతీయ పోటీలో పాల్గొనడం కోసం దాదాపు రూ.1.5లక్షల ఖర్చవుతుందని, దాతలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రేణుక, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు తోట సతీష్, ప్రధాన కార్య దర్శి హరి కిషన్, రాష్ట్ర సాఫ్ట్ బాల్ అసోసియేషన్ సహాయ కార్యదర్శి శ్యాం సుందర్ శర్మ, క్రీడాకారిణి వైష్ణవి పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

- ఎమ్మెల్సీ రఘోత్తం రెడ్డి



నవతెలంగాణ-సిద్దిపేట

విద్యార్థులు క్రీడల్లో రాణించి జిల్లాకు వచ్చి పేరు తేవాలని, ఇక్కడ బాలికలు జాతి స్థాయిలో క్రీడల్లో పాల్గొనడం సంతోషమని ఎమ్మెల్సీ రఘోత్తం రెడ్డి అన్నారు. హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా, జాతీయ క్రీడ దినోత్సవం పురస్కరించుకొని పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో విద్యార్థినిలకు 100 మదికి క్రీడా దిస్తులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని సూచించారు. ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తున్నదని, వాటిని అందిపుచ్చుకొని విద్యార్థినీలు ఎదగాలని సూచించారు. పిడి సుజాత క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నదని, ప్రిన్సిపాల్ మనోహర్ కూడా క్రీడలకు ప్రాముఖ్యతను ఇస్తున్నారని అభినందించారు. విద్యార్థినిలకు వివిధ క్రీడల్లో ఆటల పోటీలను నిర్వహించి, గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మనోహర్, పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లు గారి ఇంద్రసేనారెడ్డి, ఉపాధ్యాయులు ప్రభు, మల్లారెడ్డి, ఉదయశ్రీ పాల్గొన్నారు.

వీరశైవలింగ బలిజ సమాజం అతిథి గృహాన్ని ప్రారంభం

- మున్సిపల్ చైర్ పర్సన్



నవతెలంగాణ-సిద్దిపేట

మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు ఆదేశాల మేరకు సిద్దిపేట పట్టణ 35వ వార్డులోని వీరశైవలింగ బలిజ సమాజం అతిథిగృహాన్ని ప్రారంభించినట్లు సిద్దిపేట మున్సిపల్ చైర్ పర్సన్ కడవేరుగు మంజుల రాజనర్సు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ భూపల్లి శ్రీలత-శ్రీహరి, మున్సిపల్ మాజీ చైర్మెన్ కడవేరుగు రాజనర్సు, వీరశైవలింగ బలిజ సమాజం అధ్యక్షులు భద్రప్ప, ప్రశాంత్, శివప్ప, యాదగిరి, నాగరాజు, రాజమౌళి, విరేశం, కౌన్సిలర్ మల్లికార్జున్, కో-అప్షన్ సభ్యులు సయ్యద్, మేర సత్యనారాయణ, బీఆర్ఎస్ నాయకులు వజీర్, సమాజం సభ్యులు పాల్గొన్నారు.

అభయ హస్తమా నువ్వెక్కడ..?





నవతెలంగాణ-గజ్వేల్

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి పార్టీ వైపు ప్రజలు తిరగడానికి కారణమైన పథకాల కాగితాలు ఇప్పటివరకు కదల లేకపోయాయి. అభయ హస్తం పేరిట ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని ఏఐసీసీ నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ తోపాటు తెలంగాణ కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీలు ఇచ్చారు. కానీ 9 నెలలు గడుస్తున్న పేదలకు ఆర్థిక, సామాజికపరంగా న్యాయం జరిగే పథకాలకు ప్రభుత్వం అమలు చేసేందుకు మొగ్గు చూపడం లేదని విమర్శలు వస్తున్నాయి. దీంతో సిద్దిపేట జిల్లాలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు అభయ హస్తమా నువ్వే ఎక్కడ..? అనే విధంగా ఎదురుచూస్తు న్నారు. ఆరు గ్యారంటీల్లో కేవలం మహిళలకు బస్సు ప్రయాణం, రైతు రుణమాఫీ, సగం సగంగా, 200 యూనిట్ల విద్యుత్తు ఉచితం, రూ 500 గ్యాస్ సబ్సిడీ పథకాలు అమలు జరిగాయి. వృద్ధులు, వికలాంగులు, కౌలు రైతులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు, వ్యవసాయ కూలీలు రైతు భరోసా, చేయూత, మహాలక్ష్మి తదితర పథకాల ప్రభుత్వ ప్రకటన అమలు కోసం ప్రజలు ముఖ్యంగా కంటిలో ఒత్తులు వేసుకొని ఎదురుచూస్తున్నారు. ఈ పథకాలతో ఆసరా అవుతుందని కొందరు ఎదురుచూస్తుండగా సగం వరకు నిర్మించుకున్న ఇల్లును పూర్తి చేసుకుందామని ఎదురు చూస్తున్నా మరికొందరు ఉన్నారు. అంతేకాకుండా వృద్ధాప్యంలో పింఛన్ రూ 2వేలు, నుంచి రూ 4వేలు.పెంచుతామని చెప్పి ఇప్పటివరకు లేదని ఆవేదన చెందుతున్నారు. అంతేకాకుండా నూతన పింఛన్దారులు 57 ఏళ్ల నిండిన వారు దరఖాస్తు చేసుకొని ఉన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా రూ.2500 పొందుదామని దీని ద్వారా కొంత ఆర్థికంగా సామాజికంగా బలపడతామని ఆశిస్తున్న మహిళలకు ఈ పథకం అమలు కాకపోవడంతో నిరాశ కలిగిస్తుంది. రైతులకు రుణమాఫీ తో పాటు రైతు భరోసా ఎంతో ఆర్థికంగా ఉపయోగపడుతుందని ఆశతో దరఖాస్తు చేసుకున్నారు.

సిద్దిపేట జిల్లాలో...

సిద్దిపేట జిల్లాలో రైతులు దరఖాస్తు చేసుకున్నారు. దీని అడ్రస్ ఇప్పటివరకు జాడ లేకపోయి ఒదని రైతులు మండిపడుతున్నా రు. ఇచ్చేవారికిచ్చిరి తమకేది అన్నట్లు కౌలు రైతులు, వ్యవసాయ కూలీలు దరఖాస్తు చేసుకున్నారు. పంటకు రూ.12 వేలు ఇస్తారని ఆశించారు. అయినా కాగితం కదలడం లేదని కేవలం రైతు రుణమాఫీ వైపే ప్రభుత్వం చూపడంపై కౌలు రైతులు మండిపడుతున్నారు. వ్యవసాయ కూలీల విభాగంలో రూ .12 వేలు పొందేందుకు దరఖాస్తు చేసుకున్నారు. ఇప్పటివరకు తాము చేసుకున్న కాగితాన్ని ప్రభుత్వం కళ్ళతో చూడలేదని ఆవేదన చెందుతున్నారు. ఇందిరమ్మ పథకంలో ఆర్థిక సాయం పొందేందుకు అమరవీరులు, ఉద్యమాల విభాగంలో స్థలం లబ్ధి పొందేందుకు దరఖాస్తు చేసుకున్నారు. కానీ ఇందిరమ్మ ఇండ్ల ముచ్చటను ప్రభుత్వం ఎత్తకపోవడంతో లబ్ధిదారులు అసంతృప్తితో ఉన్నారు. చేయూత పథకంలో దివ్యాంగులు పింఛన్ పొందేందుకు, ఇతర పింఛన్దారులు దరఖాస్తు చేసుకున్నారు. ఇప్పటివరకు అమలుకు నోచుకోలేదు. ఆగ మేఘాల మీద ప్రజాపాలన నిర్వహించి దరఖాస్తు తీసుకొని ప్రభుత్వం గాలికి వదిలేసినట్లు ఉన్నదని విమర్శలు కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నాయి.

సిద్దిపేట జిల్లాలో దరఖాస్తులు..

1. రైతులు-3,25,265
2. కౌలు రైతులు, వ్యవసాయ కూలీలు-1,44,818
3. ఇందిరమ్మ పథకం-2,96,014 మందిఅమరవీరులు, 4331 ఉద్యమాల విభాగంలో స్థలం కోసం
4. చేయూత పథకం-దివ్యాంగులు పింఛన్ 6735, ఇతర పింఛన్దారులు 81,755

పథకాలు అమలు చేయాలని

ప్రభుత్వ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని ప్రజా సంఘాలు గత రెండు మూడు నెలలుగా అధికారులకు ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు అందిస్తున్నారు. అదేవిధంగా బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు సైతం ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని రాస్తారోకోలు ధర్నాలు చేపట్టారు. ప్రభుత్వ మాత్రం కళ్ళు తెరవడం లేదు.

గ్రామాల్లో రుణమాఫీ నిర్ధారణ కార్యక్రమం

నవతెలంగాణ-నంగునూరు



ప్రభుత్వ ఆదేశాల మేరకు నంగునూరు మండలం వెంకటాపూర్ గ్రామంలో రుణమాఫీ నిర్ధారణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ అధికారి గీత తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ఆధ్వర్య ంలో రుణమాఫీ కొరకు కుటుంబ నిర్ధారణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు. రైతులకు రుణమాఫీ జరగక పోవడానికి గల కారణాలలో అతి ముఖ్యమైనది కుటుంబ నిర్ధారణ జరగకపోవడమేనన్నారు. ఇది రేషన్ కార్డు లేని వారికీ వర్తిస్తుందని తెలిపారు. మొబైల్ యాప్‌లో ఆ కుటుంబ సభ్యులతో అధికారి సెల్ఫీ ఫోటో, రైతు ధ్రువీకరణ పత్రాన్ని అప్లోడ్ చేయడం జరుగుతుందన్నారు. నంగునూరు మండలంలో దాదాపు 759 మంది కుటుంబ నిర్ధారణ చేయవలసినవి ఉన్నాయని చెప్పారు. రోజుకో గ్రామాన్ని ఎంపిక చేసుకొని రైతు నిర్ధారణ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు పేర్కొన్నారు.ఆమెతో పాటు వ్యవసాయ విస్తరణ అధికారి ప్రేమ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ మండలం బెజుగామ గ్రామంలో గురువారం రూ.2 లక్షల రుణమాఫీకి అర్హులు అయి ఉండి, రేషన్ కార్డు లేనివారు, ఆధార్ కార్డులో తప్పులు, వివిధ కారణాల వల్ల రుణమాఫీ కానీ వారికి అవగాహన కార్యక్రమం వ్యవసాయ అధికారులు మాధవి, జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకుడు చిటుకుల శివారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రైతు రుణమాఫీ చేసి ఎన్నికల హామీ మాట నిలబెట్టుకు న్నారని,రూ.2 లక్షల రుణమాఫీ కానీ వారు వ్యవసాయ అధికారులని సంప్రదించాలని సూచించారు. రైతు రుణమాఫీ తో రైతులు సంతోషంగా ఉన్నారని బీఆర్ఎస్ నాయకులు రైతులను తప్పుదోవ పట్టిస్తూ పబ్బం గడుపుతున్నారని ప్రతి పక్షాల మాటలు ప్రజలు నమ్మే స్థితిలో లేరని ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ భేరి మోగించడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు.

నవతెలంగాణ- రాయపోల్




పంట రుణమాఫీ కానీ రైతుల కుటుంబ సభ్యుల వివరాలను సేకరించి రైతు పోర్టల్ యాప్‌లో నమోదు చేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి జాదవ్ సాయికి రణ్ అన్నారు. గురువారం దౌల్తాబాద్ మండల కేంద్రంలో కుటుంబ నిర్ధారణ కోసం ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 408 మంది రైతులు రుణమాఫీ జరగకుండా ఉన్నారని, ఆ కుటుంబ నిర్ధారణ చేయాల్సి ఉందని తెలిపారు. నిర్ధారణ అనంతరం ప్రభుత్వ ఆదేశాల మేరకు రుణమాఫీ జరుగుతుందని అన్నారు. రుణమాఫీ కానీ రైతుల ఆధార్, రేషన్ కార్డ్, బ్యాంకు వివరాలను రైతు పోర్టల్ యాప్‌లో నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సంతోష్, రైతులు పాల్గొన్నారు.

క్రీడలతో పాటు చదువులోను రాణించాలి

- ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి

నవతెలంగాణ-మర్కుక్



క్రీడలతో పాటు చదువులో రాణించాలని ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రమైన మర్కుక్ కేజీబీవీ పాఠశాలల్లో ప్రపంచ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేజీబీవీ పాఠశాలల్లో క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మర్కుక్ మాజీ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్, రోటరీ క్లబ్ అధ్యక్షులు తుమ్మ కృష్ణ, ఎస్ఓ బాగ్యలక్ష్మీ,ఉపాధ్యాయులు శ్రీలత,మంజులవిద్యార్థులు, తదితరులున్నారు.

నేటి నుంచి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీలు

నవతెలంగాణ- రాయపోల్



దౌల్తాబాద్ మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడ పోటీలు శుక్రవారం శనివారం రెండు రోజులు నిర్వహించబడతాయని మండల విద్యాధికారి నర్సమ్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దౌల్తాబాద్ మండలంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల దౌల్తాబాద్, మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల లింగరాజు పల్లి నందు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆటలు ఆగస్టు 30న, 31న రెండు రోజులపాటు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆటలు వాలీబాల్, ఖో- ఖో, కబడ్డీ నిర్వహించబడతాయి. ఈ పోటీలలో అండర్ -17, అండర్- 14 బాలబాలికలందరూ పాల్గొంటారని మండలంలో ఉన్నటువంటి ఉన్నత పాఠశాలల విద్యార్థులు అందరూ పాల్గొనేలా చూడాలని మండల విద్యాధికారి బండి నరసవ్వ తెలిపారు.

దూల్మిట్ట ఏవోగా అఫ్రోజ్ బాధ్యతల స్వీకరణ



నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండల నూతన వ్యవసాయ అధికారిగా ఎండి అఫ్రోజ్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేర్యాల మండల ఏవోగా పనిచేసి బదిలీపై దూల్మిట్ట మండల ఏవోగా వచ్చినట్లు తెలిపారు. రైతులకు నిరంతరం అందుబాటులో ఉంటానని తెలిపారు.

ముత్యాల తలంబ్రాలు పంపిణీ

నవతెలంగాణ-వర్గల్



మండలంలోని చంద్ ఖాన్ మక్త గ్రామంలో రామకోటి రామరాజు ఆధ్వర్యంలో హనుమాన్ దేవాలయం వద్ద భద్రాచలం రాముల వారి ముత్యాల తలంబ్రాలను భక్తులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భద్రాచలం దేవస్థానం వారు 100 కిలోల ముత్యాల తలంబ్రాలు అందజేసారని, లక్ష మంది భక్తులకు రాములవారి తలంబ్రాలు అందించడమే లక్ష్యంగా పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఈ పంపిణీ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ టీచర్ సుజాతకు ఘన సన్మానం

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ మండలం బెజగామ గ్రామంలోని అంగన్వాడీ వన్ కేంద్రం టీచర్ సుజాత రిటైర్మెంట్ అయిన సందర్భంగా గురువారం అంగన్వాడీ కేంద్రంలో సీడీపీఓ సరిత, సూపర్వైజర్ విజయలక్ష్మి, అహ్మదీపూర్ సెక్టార్ అంగన్వాడి టీచర్ల ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్ సుజాతకు శాలువాతో సత్కరించి ఘన సన్మానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్‌గా సుజాత విధుల్లో చిన్నారులను తన సొంత బిడ్డలుగా ఎంతో ఆప్యాయతతో, అనురాగంగా చూసుకున్నారని వారు రిటైర్మెంట్ అయిన సందర్భంగా చిరు సన్మానం చేయడం జరిగిందని అన్నారు

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో అలసత్వం వహించొద్దు

- రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య



నవతెలంగాణ-మర్కుక్

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో అలసత్వం వహించవద్దని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య అధికారులను ఆదేశించారు. గురువారం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ, నినావత్ రాంబాబు నాయక్, శంకర్ లతో కలిసి ఆయన సిద్దిపేట జిల్లా, మర్కుక్ మండల పరిధిలోని శివారు వెంకటాపూర్ గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలో ఇటీవల బోనాలు తీయకుండా అడ్డుకున్న సంఘటన పై దళితులను వివరాలను తెలుసుకున్నారు. అనంతరం దళితులతో ఆలయ ప్రవేశం చేయించి, కొబ్బరికాయలు కొట్టించారు. అనంతరం గ్రామంలో దళితులతో పాటు అన్ని కూలల ప్రజలతో కలిసి సంపక్తి భోజనాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఆర్డీవో, ఏసీపీ ఆదికారులు కమిటీ వేసి మండలంలో గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించలన్నారు. పీపుల్స్, జనశక్తి ఉద్యమాల వాళ్ళ కుల వివక్షత రూప మాపిందన్నారు. ప్రతి నెలా 30న పౌరహక్కుల దినోత్సవం జరపాలని, అధికారులు హాజరయ్యేలా చూడాలని సూచించారు. కుల వివక్ష, అంటరానితనాన్ని నిర్మూలించాలని, అన్ని కులాల వారితో సోదరభావంతో మెలగాలని అధికారులు సూచించారు. కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు బక్కెల్లి బాలకిషన్, ఉపాధ్యక్షులు మరాటి కృష్ణమూర్తి, ఆర్డీవో బన్సీలాల్ తహసీల్దార్ అరిఫా, ఎంపీడీవో అఫ్జలుద్దీన్, ఏసీపీ పురుషోత్తం రెడ్డి, సీఐ మహేందర్ రెడ్డి, ఎస్ఐ దామోదర్ ,ఎంపీవో రాజలింగం, ఐసీడీఎస్ సూపర్ వేజర్ దేబోరా రాణి, డీబీఎఫ్ నాయకులు ఎగొండ స్వామి, వేణు, నాయకులు, వివిధ కుల సంఘాల నాయకులు తుమ్మల కనకయ్య పుట్ట నర్సింలు, తదితరులున్నారు.

తుది ఓటర్ జాబితా తయారీ ప్రక్రియ పూర్తి చేయాలి

- రాష్ట్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ సి.పార్థసారథి




నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

గురువారం హైదరాబాద్ నుంచి సచివాలయంలో రాష్ట్ర పంచాయతీ రాజ్ ,రూరల్ డెవలప్మెంట్ సెక్రటరీ లోకేష్ కుమార్, కమీషనర్ అనితా రామచంద్రన్‌తో కలిసి ఆయన అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా గ్రామ పంచాయతీ శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ రాబోయే 4-5 నెలల్లో లోకల్ బాడిస్ ఎలక్షన్ల నిర్వహణ జరుగుతుందని తెలిపారు. ముందుగా గ్రామ పంచాయతీ, ఎంపీటీసీ-జడ్పీటీసీ, మున్సిపల్ ఎలక్షన్లు నిర్వహించినున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో 12,769 గ్రామ పంచాయతీలలో 1,14,834 వార్డులకు ఎలక్షన్లు నిర్వహణ కు సంబందించిన ప్రక్రియ ఓటరు జాబితా తయారీ ప్రక్రియ వేగవంతం చెయ్యాలని సూచించారు. ఈసీఐ నిర్వహించిన అసెంబ్లీ, లోకసభ ఎలక్షన్లు సంబందించిన అన్ని మార్గదర్శకాలు స్టేట్ ఎలక్షన్లుకు వర్తిస్తాయి. గ్రామాల్లో ఎలక్షన్లు కావునా పెద్ద ఎత్తున హంగు ఆర్భాటాలతో ప్రతి ఓక్క రాజకీయ పార్టీల వారు ఎక్కువగా ఆసక్తి చూపుతారు. ముఖ్యంగా పోలింగ్ స్టేషన్‌ల ఎంపిక, మెటీరియల్ తో పాటు పోలింగ్ సిబ్బంది, బందోబస్తు కోసం పోలిస్ అధికారులు సైతం ఎక్కువ మొత్తంలో అవసరం ఉంటుంది. ఓటరు జాబితా సవరణ ప్రక్రియను మండలాల్లో అన్ని ఎంపీడీఓ కార్యాలయాలలో డాట ఎంట్రీ ఆపరేటర్ల తో వేగంగా పూర్తి చెయ్యాలి. స్టేట్ లెవల్ మాస్టర్ ట్రైనర్స్‌తో జిల్లాల నుంచి ఎంపిక చేసిన వారికి పోలింగ్ ప్రక్రియ గుర్చి శిక్షణ కార్యక్ర మం నిర్వహిస్తామని తెలిపారు. జిల్లా గ్రామ పంచాయతీ అధికారులు పంచాయతీ సెక్రటరీ, ఎంపీడీఓ, డీఎల్పీఓ, డీపీఓ అధికారుల పనీతీరును అదనపు కలెక్టర్ తరచు పర్యవేక్షణ చేయాలని, ఆలాగే జిల్లా కలెక్టర్ రోజు వారిగా మానిటరింగ్ చెయ్యాలని తెలిపారు. ఓటరు జాబితా 100శాతం పూర్తి అయ్యాక గ్రామ పంచాయతీలలో ఆగ్రామ రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో పబ్లిస్ చేసి ఓటర్ల నుంచి వచ్చే పలు ఆరోపణలు స్వీకరించాలని ప్రతి కలెక్టరేట్ లో ఎలక్షన్ సెల్ ఏర్పాటు చెయ్యాలని సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం నుంచి జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి, జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్, ఆర్డీఓ సదానందం, జడ్పీసీఈఓ రమేష్, డీపీఓ దేవకీ దేవి, డీఎల్పీఓలు పాల్గొన్నారు.

విద్యార్థులను కుక్కలు కరుస్తుంటే పట్టించుకోకపోవడం విడ్డూరం

- ఏన్సాన్ పల్లి హాస్టల్‌ను సందర్శించిన ఎస్ఎఫ్ఐ బృందం



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

సిద్దిపేట అర్బన్ మండలం ఏన్సాన్ పల్లి గ్రామ పరిధిలో ఉన్న సాంఘిక సంక్షేమ పాఠశాలలో ఓ కుక్క ముగ్గురు విద్యార్థులపై దాడి చేయడం సిబ్బంది నిర్లక్ష్యాన్ని తెలియజేస్తుందని ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి బత్తుల అభిషేక్ భాను అన్నారు. ఎస్ఎఫ్ఐ సిద్దిపేట పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక గురుకుల హాస్టల్‌లో సందర్శించారు. అభిషేక్ భాను మాట్లాడుతూ ముగ్గురు విద్యార్థినిలకు కుక్క కాట్లు వేసిందని స్థానిక హాస్టల్లలోకి హాస్టల్ సరిహద్దు గోడలని సరిగా నిర్మానించకపోవడం వల్లనే కుక్కలు హాస్టల్లోకి రావడం జరుగుతుందన్నారు. స్థానిక హాస్టల్ గేట్ల క్రింది నుంచి చోటు ఉండడం ద్వారా కుక్కలు రావడానికి చాలా వరకు అవకాశాలు ఉన్నాయన్నారు. హాస్టల్‌కి సరిహద్దు గోడలు లేకపోవడం సిగ్గుచేటనీ బాలికల హాస్టల్‌కి ప్రహరీ గోడ పూర్తిస్థాయిలో నిర్మించాలని డిమాండ్ చేశారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. హాస్టల్ ఉపాధ్యా య సిబ్బంది సమస్యలను పై అధికారులకు విన్నవించాలని నిర్లక్ష్యంగా వ్యవహరిం చకూడదన్నారు. కుక్కల దాడి ఘటన జరిగి నాలుగు రోజులు అవుతున్న సమస్యను దాచడం సరైనది కాదన్నారు. హాస్టల్ పరిసర ప్రాంతాల్లో పూర్తి అపరిశుభ్రత చోటు చేసుకుందని ఇంత నిర్లక్ష్యంగా సిబ్బంది వ్యవహరిస్తే విద్యార్థులు రోగాల బారిన పడే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వినయ్, నవదీప్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

పదవులకు వన్నె తీసుకురావాలి

- నూతన ఏఎంసీ పాలకవర్గానికి ఎమ్మెల్యే కవ్వంపల్లి సూచన
- అట్టహాసంగా ఏఎంసీ పాలకవర్గం సభ్యుల ప్రమాణస్వీకారోత్సవం



నవతెలంగాణ-బెజ్జంకి

రైతుల పక్షపాతిగా ఏఎంసీ పాలకవర్గం సభ్యులు బాధ్యతగా వ్యవహరిస్తూ పదవులకు వన్నె తీసుకురావాలని మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సూచించారు. గురువారం మండల కేంద్రంలోనీ స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ అవరణంలో ఏర్పాటుచేసిన ఏఎంసీ పాలకవర్గ సభ్యుల ప్రమాణస్వీకారోత్సవానికి ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ హజరై మాట్లాడారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతుల పక్షపాతిగా పనిచేస్తుందన్నారు. రైతులకు సుమారు రూ.31 వేల కోట్ల రుణాలను మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని, సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ వర్తించని రైతులను వెంటేసుకుని కొందరు రాజకీయ నాయకులు రాజకీయం చేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన ఏఎంసీ పాలకవర్గం సభ్యులు బాధ్యతతో వ్యవహరించి రైతుల మన్నలను పొందాలని సూచించారు. అంతకుముందు వ్యవసాయ మార్కెట్ యార్డ్ కార్యదర్శి వెంకటయ్య అధ్యక్షతన ఏఎంసీ పాలకవర్గం సభ్యులు ప్రమాణం చేసి బాధ్యతలు స్వీకరించారు. తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీఓ ప్రవీన్, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, అనుబంధ కమిటీల నాయకులు, కార్యకర్తలు,రైతులు హజరయ్యారు.

కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉంటా..
ఏఎంసీ చైర్మెన్ పులి క్రిష్ణ

గత పదిహేనేళ్లుగా ఎన్నో ప్రయాసాలకు ఒర్చుకుని కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేశానని..కాంగ్రెస్ పార్టీ గుర్తించి ఏఎంసీ చైర్మెన్ గా నియమించడం అనందనీయమని, కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉంటానని ఏఎంసీ చైర్మెన్ పులి క్రిష్ణ అన్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారించేల శాయశక్తుల కృషి చేస్తామని క్రిష్ణ అన్నారు.

గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులను నిలదీయండి

- బీఆర్ఎస్‌పార్టీ గజ్వేల్ ఇంచార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి



నవతెలంగాణ -గజ్వేల్

ఎన్నికల ముందు అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు కావడంలేదని గ్రామాలకు వచ్చే కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని గజ్వేల్ బీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి వంటేరు ప్రతాపరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం గజ్వేల్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి తప్పుడు మాటలు చెప్పి ఓట్లు వేయించుకున్నారని విమర్శించారు. ఆరు గ్యారెంటీలు ఎక్కడ అమలు చేశారో చెప్పాలన్నారు. 1.5లక్షల మహిళలకు రూ.2500 చొప్పున అందిస్తామని చెప్పింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలపై గ్రామాల్లోకి వస్తున్న ఆ పార్టీ నాయకులను అడుగడుగున నిలదీయాలని పిలుపునిచ్చారు. వివాహం చేసుకునే మహిళలకు తులం బంగారం, రూ.లక్ష నగదు, కౌలు రైతులకు ఏడాదికి రూ.12 వేల హామీ ఇచ్చింది. అంతేకాకుండా దివ్యాంగులకు రూ.6000 ఇస్తామని చెప్పి అమలు చేయడం లేదన్నారు. ఆసరా పింఛన్ రూ.4 వేల వరకు పెంచుతానని, ఇలా చెప్పుకుంటూ పోతే అనేక హామీలు ఇంకా అమలు కావడం లేదన్నారు. రుణమాఫీ రూ.2 లక్షల మాఫీ చేస్తానని ప్రభుత్వం చేతులెత్తేసే ప్రయత్నం చేస్తుందని పేర్కొన్నారు. వ్యవసాయ అధికారులు కేవలం కాలయాపనం కోసం గ్రామాల్లో పర్యటిస్తున్న తప్ప రైతులకు ఒరిగింది ఏమీ లేదని ఆయన పేర్కొన్నారు. ఒక్కొక్క గ్రామంలో అనేకమంది రైతులు రుణమాఫీ కాని వారు ఉన్నారని చెప్పారు.

ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-సిద్దిపేట

జాతీయ క్రీడ దినో త్సవం పురస్కరి ంచుకొని మేజర్ ధ్యాన్ చంద్ జన్మదిన వేడుకలు స్థానిక భారత్ నగర్ శ్రీవాణి స్కూల్లో గురువారం ఘనంగా క్రీడ దినోత్సవం నిర్వహించారు. మంగళవారం ,బుధవారం విద్యార్థులకు వివిధ ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ సి. హెచ్.సత్యం మాట్లాడుతూ విద్యార్థులు చిన్న వయస్సు నుండే క్రీడస్ఫూర్తి కలిగి ఉండాలని, ఆటలు, ఆడడం వల్ల విద్యార్థులు శారీరక, మానసిక ఎదుగుదలకు ఎంతగానో తోడ్పడతాయని తెలిపారు. మేజర్ ధ్యాన్ చందు క్రీడ రంగానికి చేసిన సేవలు మరువలేవని, మన దేశానికి గర్వకారణంని తెలిపారు. విద్యార్థులు చిన్నతనం నుండే చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని తెలిపారు. ఆటలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కృపాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-గజ్వేల్

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల గజ్వేల్‌లో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం నిర్వహించారు. మేజర్ ధ్యాన్చంద్ జయంతి సందర్భంగా ఈ జాతీయ క్రీడా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ క్రీడలు కేవలం శారీరక వికాసానికి కాకుండా మానసిక, సామాజిక వికాసానికి ఎంతో తోడ్పడతాయని, అలాగే మేజర్ ధ్యాన్చంద్ జీవిత చరిత్రను పలువురు వక్తలు ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ కమల క్రిస్టియన మాట్లాడుతూ విద్యార్థులు తమ క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవడానికి కావలసిన అన్ని రకాల సౌకర్యాలను కళాశాలలోకల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ఇంచార్జ్, డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ బి. మురళీధర్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీలత, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ ఎం.లక్ష్మి అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.జయరాజ్, సీనియర్ అధ్యాపకులు విద్యార్థినులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- దుబ్బాక

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని హెచ్ఎం సాదత్ అలీ అన్నారు. ఆటల వల్ల విద్యార్థుల్లో మానసిక శారీరక ఉల్లాసం కలుగుతుందన్నారు. గురువారం దుబ్బాక పురపాలిక పరిధిలోని ధర్మాజీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా హాకీ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి స్మరించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేయడం జరిగింది. వ్యాయామ ఉపాధ్యాయురాలు శైలజ, ఉపాధ్యాయ బృందం ఉన్నారు.

నవతెలంగాణ-రాయపోల్

మేజర్ ధ్యాన్ చంద్ స్ఫూర్తితో విద్యార్థులు యువత చదువుతోపాటు క్రీడలలో రాణించాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నర్ర రాజేందర్ అన్నారు. గురువారం దౌల్తాబాద్ మండలం దొమ్మాట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాలలో క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేజర్ ధ్యాన్ చంద్ ఒక క్రీడాకారుడిగా దేశానికి చేసిన సేవలకుగాను ఆయన జయంతి జాతీయ క్రీడా దినోత్సవంగా ప్రభుత్వం నిర్వహిస్తుంది. విద్యార్థులు యువకులు చదువుతోపాటు క్రీడలలో రాణిస్తే మానసిక ఉల్లాసానికి దోహదపడుతాయి. పాఠశాలలో గల 90 మంది విద్యార్థినీ విద్యార్థులకు టై బెల్టుల తోడ్పాటు అందిస్తానని తెలియజేశారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ బాసిత్ మాట్లాడుతూ పాఠశాలలో వినూత్న కార్యక్రమాల ద్వారా విద్యాబోధన జరుగుతుందని విద్యార్థులందరికీ ప్రతిరోజు ఇంటి పని నిమిత్తం దినచర్య (డైరీ) పుస్తకాలను అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ -నంగునూరు

నంగునూరు ఉన్నత పాఠశాలలో గురువారం జాతీయ క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గొట్టిపర్తి రామస్వామి గౌడ్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు

నవతెలంగాణ-గజ్వేల్

లయన్స్ క్లబ్ గజ్వేల్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక బాలుర ఎడ్యుకేషన్ హబ్‌లోని కళాశాల విద్యార్థులకు జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా క్రీడా సామాగ్రిని అందించడం జరిగింది. ప్రిన్సిపల్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ చదువులోనైనా క్రీడల్లో అయినా రాణించాల ంటే క్రమశిక్షణ తప్పనిసరి అని సూచించారు. అదేవిధంగా క్రీడా సామాగ్రిని అందించిన లయన్స్ క్లబ్ గజ్వేల్ శాఖ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ గజ్వేల్ శాఖ నిర్వాహకులు మల్లేశం పరమేశ్వర చారి, సంజయ్ గుప్తా, కార్తీక్ , అధ్యాపకులు ప్రకాష్ ,రాజిరెడ్డి, కళాశాల గేమ్స్,స్పోర్ట్స్ ఇంచార్జ్ లవకుమార్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-వర్గల్

జాతీయ క్రీడా దినోత్సవంలో భాగంగా గురువారం నెంటూరు విశ్వశాంతి విద్యానికేతన్ పాఠశాలలో క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మెన్ రంగారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తాజా మాజీ ఉపసర్పంచ్ కొండల్ గౌడ్, తాజా మాజీ ఎంపీటీసీ శ్యామల శాదుల్లా గౌడ్, సింగిల్ విండో మాజీ చైర్మెన్ రాఘవరెడ్డి, జిల్లా కబడ్డీ అసోషియేషన్ అధ్యక్షులు కుంటనుల్ల శివకుమార్, జిల్లా బేస్ బాల్ ప్రధాన కార్యదర్శి మధుయాదవ్‌లతో కలిసి ఆయన క్రీడలను ప్రారంభించి మాట్లాడారు. క్రీడల ప్రాధాన్యతను గుర్తించి క్రీడాకారుడు ధ్యాన్ చంద్ స్ఫూర్తితో విద్యార్థులు క్రీడలతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలని కోరారు. దేవిదయాకర్ మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యతోపాటు క్రీడలకు ప్రాధాన్యత ఇచ్చి ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమ ంలో మురహరి, కృష్ణ గౌడ్ పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యల కొరకే గురుకుల పాఠశాల సందర్శన

రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



నవతెలంగాణ- ములుగు

విద్యార్థుల సమస్యల కొరకే గురుకుల పాఠశాలను సందర్శించడం జరిగిందని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. మండల కేంద్రమైన ములుగులోని గురుకుల బాలికల పాఠశాలను సందర్శించి విద్యార్థుల సమస్యలు తెలుసుకొని ఆయన మాట్లాడారు.... పాఠశాలకు సంబంధించిన సమస్యలని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి అతి తొందరలోనే పూర్తి చేపిస్తానని బక్కి వెంకటయ్య హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు ప్రిన్సిపాల్ పుష్పలత, పాఠశాల బృందంతోపాటు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడా దుస్తులు అందజేత

నవతెలంగాణ- మిరుదొడ్డి



విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని దేవ సుధాకర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జగన్మోహన్ రాజు అన్నారు. అక్బర్ పేట మండల పరిధిలోని ఖాజీపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు దేవ సుధాకర్ రెడ్డి 30 జతల క్రీడా దుస్తులు విరాళంగా అందించారు. క్రీడా దినోత్సవం సందర్భంగా పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో క్రీడా దుస్తులు అందిస్తూ విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. ప్రతి విద్యార్థి మంచి మార్గాన్ని ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగన్మోహన్ రాజు, ఉపాధ్యాయులు పాల్గొని దాత సుధాకర్ రెడ్డిని సన్మానం చేశారు.

మాతృభాషను మరవద్దు



నవతెలంగాణ-చేర్యాల

ఇతర భాషలు నేర్చుకోవడం మంచిదే కాని మాతృభాషను మరిచిపోవద్దని పంచతంత్ర పాఠశాల ప్రిన్సిపాల్ డి.శ్యామల అన్నారు. తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా గురువారం చేర్యాల పట్టణ కేంద్రంలోని పంచతంత్ర పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు శాలువాలు కప్పి సన్మానించారు. మాతృభాష అయిన తెలుగు భాష గూర్చి ప్రిన్సిపాల్ విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మధురమైన భాష తెలుగు భాష

నవతెలంగాణ-చేర్యాల



మధురమైన భాష తెలుగు భాష అని తెలుగు భాషను గౌరవించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బల్ల శ్రీనివాస్ అన్నారు. చేర్యాల మండలం కడవేరుగు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం తెలుగుభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో తెలుగుకు ఆదరణ తగ్గుతుందని, భాషను గౌరవించాలని కోరారు. తెలుగు ఉపాధ్యాయులు కాంతికృష్ణ భాష గొప్పతనాన్ని గురించి పద్యాల రూపంలో వినిపించారు. విద్యార్థులకు పద్యపఠన, తెలుగులో లేఖారచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రశేఖర్ రావు, రమేశ్, కృష్ణమూర్తి, లింగాచారి, విద్యార్థులు పాల్గొన్నారు.

నర్మెట ఉన్నత పాఠశాలలో క్రీడా దినోత్సవం



నవతెలంగాణ-నంగునూరు

జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని నంగునూరు మండలం నర్మెట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్రీడా మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చందు జన్మదినం సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు . అలాగే మాతృభాషా దినోత్సవం సందర్భంగా గిడుగు రామ్మూర్తి గారి జయంతిని పురస్కరించుకొని పాఠశాలలో విద్యార్థులకు క్రీడలు ,క్విజ్ పోటీలను నిర్వహించారు. పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ మేజర్ ధ్యాన్ చంద్ ఒక గొప్ప క్రీడాకారుడని కొనియాడారు. క్రీడా రంగానికి చేసిన సేవలు గుర్తు చేస్తూ విద్యార్థులు చదువుతోపాటు ఆట పోటీలలో పాల్గొని భవిష్యత్తులో మంచి క్రీడాకారులుగా ఎదగాలని తెలిపారు.అలాగే వ్యవహారిక భాషా ఉద్యమ కార్యకర్త అయిన గిడుగు రామ్మూర్తి పంతులు తెలుగు భాషకు చేసిన సేవను కొనియాడుతూ మనమంతా మాతృభాష పట్ల మక్కువ పెంచుకోవాలని తెలియజేశారు. క్రీడలు, క్విజ్ పోటీలలో గెలుపొందారు. పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పతకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యనారాయణ, గణపతి, మన్మోహన్ రెడ్డి, సీఆర్పీ రేణుక పాల్గొన్నారు.

అక్రమంగా మట్టిని తరలించే వాహనాలు సీజ్

నవతెలంగాణ -నంగునూరు



ఎలాంటి ప్రభుత్వం అనుమతి లేకుండా మట్టిని తవ్వి టిప్పర్ లో నింపుకొని అక్రమ వ్యాపారం చేయుచున్న నాలుగు టిప్పర్లను, ఒక జేసీపీ, ఒక హిటాచి, పట్టుకున్నట్లు సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, రాజగోపాలపేట పోలీసులు వెల్లడించారు. గురువారం దండ్ల కనకయ్య,బత్తుల అశోక్,బోదాస్ విష్ణు,శివరాత్రి మహేష్, దండ్ల మధు, రాంకుమార్ అనే ఆరుగురు కలిసి ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా నంగునూరు మండలం ముండ్రాయి గ్రామ శివారులో అక్రమంగా మట్టిని తవ్వి టిప్పర్లల్లో నింపుకొని వ్యాపారం చేయుచున్నారని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, రాజగోపాలపేట పోలీసులు వెళ్లి జేసీపీ, హిటాచి టిప్పర్ లను సీజ్ చేశారు.రాజగోపాలపేట ఎస్ఐ అసీఫ్ స్వాధీనం చేసుకున్న వాహనాలు గురించి మైనింగ్ డిపార్ట్మెంట్, ఆర్టీవో డిపార్ట్మెంట్ కు సమాచారం అందించారు.ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం జిల్లాలో ఎక్కడైనా ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పీడీఎస్ రైస్ అక్రమ రవాణా చేసిన నిల్వ ఉంచిన, మట్టి తవ్వి అక్రమ రవాణా చేసిన చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రుణమాఫీ జరగని రైతు వివరాల సేకరణ





నవతెలంగాణ-జహీరాబాద్

మండలంలోని మల్చల్మ ఆనెగుంట గ్రామంలో రుణమాఫీ జరగని రైతుల వివరాలను వ్యవసాయ అధికారి లావణ్య ఆధ్వర్యంలో గురువారం సేకరించారు. పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ పుస్తకం మరియు కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులను పరిశీలించి వ్యవసాయ శాఖ రూపొందించిన రైతు రుణమాఫీ వెబ్సైట్లో కుటుంబ సభ్యుల ఫోటోలను పొందుపరిచి.. నిర్ధారణ చేసి అప్రూవల్ కోసం నివేదిక పంపిస్తున్నారు. నేటి ఉదయం రంజోల్ గ్రామంలో, మధ్యాహ్నం గోవిందపురం గ్రామంలో సర్వే చేయనున్నట్టు వారు తెలిపారు. కాబట్టి రైతులు అందుబాటులో ఉండి అధికారులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్చల్మ వ్యవసాయ విస్తరణ అధికారి శివప్రియ, హెూతి బి విస్తరణాధికారి వీరేందర్ పాల్గొన్నారు.

గుమ్మడిదల : రుణమాఫీ జరగని రైతు కుటుంబ సభ్యుల వివరాల నిర్ధారణ కార్యక్రమాన్ని మండల వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్టు మండల వ్యవసాయ అధికారి డి.శ్రీనివాస్‌రావు తెలిపారు రుణ మాఫీ జరగని రైతులు వారి ఆధార్ కార్డులు జిరాక్స్ పత్రాలతో ఇంటి వద్దకు వచ్చిన వ్యవసాయ అధికారులకు సహకరిం చాలన్నారు. గురువారం అనంతారం, కానుకుంట, వీరారెడ్డిపల్లి గ్రామాల్లో రుణమాఫీ జరగని రైతుల ఇండ్ల వద్దకు వెళ్లి కుటుంబ సభ్యులు నిర్ధారణ చేపట్టారు. అలాగే నేడు(శుక్రవారం) -నల్లవల్లి, ప్యారానగర్, శనివారం కొత్తపల్లి, లక్ష్మపూర్, సెప్టెంబర్ 2 సోమవారం గుమ్మడిదల, మంగళవారం - మంబాపూర్, బుధవారం - అన్నారం, గురువారం - దోమడుగు, శుక్రవారం - బొంతపల్లి తదితర గ్రామాల్లో వివరాలను సేకరిస్తామని.. కాబట్టి రైతులు అందుబాటులో ఉండి.. అధికారులకు సహకరించాలని కోరారు. ఈ నివేదికను జిల్లా ఉన్నతాధికారులకు పంపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగు భాషా, జాతీయ క్రీడా దినోత్సవం





నవతెలంగాణ-సంగారెడ్డి

గిడుగు వెంకట రామమూర్తి జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవాన్ని.. హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవాన్ని సంగారెడ్డి లోని శాంతినగర్ సెయింట్ ఆంథోనిస్ ఆధ్వ ర్యం లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమ ఆరం భంలో సెయింట్ ఆంథోనీస్ హైస్కూల్ ప్రధానో పాధ్యాయులు ఈ.కరుణాకర్ రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ హెడ్ ఈ.జయ బాలరెడ్డి, పాఠశాల డైరెక్టర్ ఈ.విజయ్ కుమార్ రెడ్డి , అకాడమిక్ డైరెక్టర్ ఈ.అరుణా రెడ్డి గిడుగు వెంకట రామ మూర్తి, ధ్యాన్‌చంద్ చిత్రపటాల ముందు జ్యోతి ప్రజ్వలన గావించారు. చిత్రపటాలకు పూలమాలలతో అలంకరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలుగు భాషలోని మాధుర్యాన్ని స్కిట్‌ల ద్వారా ,డ్యాన్స్ రూపంలో పదిమందికి అర్థమయ్యే విధంగా విద్యార్థులు చూపించారు.అనంతరం వ్యాయామోపాధ్యాయులు క్రీడాదినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వివిధ రకాలైన ఆటల పోటీలను నిర్వహించారు. అందులో గెలుపొందిన వారికి యాజమాన్యం వారు బహుమతి ప్రదానం చేశారు.

హత్నూర : మండల కేంద్రమైన హత్నూర జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాలలో తెలుగు భాష, క్రీడా దినోత్సవాలను ఘనంగా జరిపారు. అనంతరం తెలుగు భాష ఉద్యమ నాయకుడు గిరుడు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు తెలుగు భాష పై వ్యాస రచన పోటీలతో పాటు క్రీడా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. భాషలు ఎన్ని ఉన్నా తల్లి భాష మర్చిపోవద్దన్నారు. గిరుడు రామ్మూర్తి పంతులు స్ఫూర్తిదాయకంగా కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి, పిడి రామకృష్ణ చారి, ఉపాధ్యాయులు మంజుల రామ్మోహన్ చంద్రయ్య సంగీత విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ స్థాయిలో బీజేపీ పార్టీ సభ్యత్వ నమోదు





నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

భారతీయ జనతా పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా గ్రామీణ స్థాయిలో బీజేపీ సభ్యత్వ నమోదుకు నాయకులు కార్యకర్తలు విశేషంగా కృషి చేయాలని మండల అధ్యక్షుడు కోణం విఠల్ పేర్కొన్నారు. గురువారం భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మండల కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలో అత్యధిక స్థాయిలో పార్టీలో సభ్యత్వం చేయించేలా ప్రణాళికలు రూపొందించుకొని కార్యకర్తలు ముందుకు సాగాలన్నారు. సభ్యత్వం పొందడానికి 8800002024 నెంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వాలని పేర్కొన్నారు. సెప్టెంబర్ రెండవ తేదీ నుంచి సభ్యత నమోదు ప్రారంభమవుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ నాయకులు బండల శ్రావణ్ కుమార్, మంగలి కృష్ణ, సుభాష్, అంజయ్య, సురేష్, విజయ్ కుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం మండల అధ్యక్షులు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మెదక్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు, బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ సుభాష్ చంద్ర గౌడ్ మాట్లాడుతూ ప్రతి బూత్ నుంచి 200లకు తగ్గకుండా మెంబర్షిప్ చేయాలనీ, మెంబర్షిప్ ఎక్కువగా చేయడం వలన కేంద్రం నుంచి వచ్చే పథకాలు ప్రతి నిరుపేదకు చేరుతయన్నారు. జిల్లా సభ్యత్వ ప్రముఖ రాగి రాములు మాట్లాడుతూ ప్రతి కార్యకర్త పార్టీ సిద్ధాంతం అనుసరిస్తూ మెంబర్షిప్ పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ మండల ప్రధాన కార్యదర్శి నరేష్ మహంకాళి, బీజేవైఎం అధ్యక్షులు ప్రవీణ్, ముఖ్య నాయకులు సంతోష్ గౌడ్, ప్రణయ్, స్వామి, ధర్మారెడ్డి, నవీన్, లక్ష్మణ్, రమేష్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలలో జర్నలిస్టులకు ప్రాధాన్యత

పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



నవ తెలంగాణ-పటాన్‌చెరు

ప్రభుత్వ సంక్షేమ పథకాలలో జర్నలిస్టులకు ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు. పటాన్‌చెరు మండలం పరిధిలోని పోచారం గ్రామంలో గల జర్నలిస్ట్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన వీధి దీపాలు, మిషన్ భగీరథ మంచినీటి కనెక్షన్లను గురువారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలుస్తున్న జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులోనూ జర్నలిస్టులకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ నీటి పారుదల శాఖ డీఈ శ్రీనివాస్, విద్యుత్ శాఖ ఏఈ మణికంఠ, ఆర్ బ్ల్యూఎస్ ఏఈ వెంకటేష్, జర్నలిస్టులు పాల్గొన్నారు.

త్వరితగతిన అభివృద్ధి పనులను చేపట్టాలి

పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
జీహెచ్ఎంసీ అధికారులతో సమీక్ష సమావేశం



నవ తెలంగాణ-పటాన్ చెరు

పటాన్ చెరు నియోజకవర్గం పరిధిలోని మూడు జీహెచ్ఎంసీ డివిజన్లలో అభివృద్ధి పనులను త్వరితగతిన చేపట్టాలని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అధికారులను సూచించారు. గురువారం పటాన్‌చెరు క్యాంపు కార్యాలయంలో జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అభివృద్ధి పనుల పైన సమీక్ష సమావేశం నిర్వహించారు. పటాన్‌చెరు, రామచంద్రాపురం, భారతీనగర్ డివిజన్ లలో టెండర్లు పూర్తయిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని ఎమ్మెల్యే, అధికారులకు ఆదేశించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా, పనులు చేయించాలని తెలిపారు. డివిజన్ల పరిధిలో ఉన్న ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అభివృద్ధి పనులను తొందరగా చేపట్టాలని అన్నారు. ఏమైనా ఇబ్బందులు ఏర్పడితే తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే సమస్యను పరిష్కరిస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భారతీనగర్, రామచంద్రాపురం కార్పొరేటర్లు సింధు ఆదర్శ్ రెడ్డి, పుష్ప నగేష్, జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ ఉపేందర్, డిప్యూటీ కమిషనర్ సురేష్, సంబంధిత శాఖల ఏఈలు, తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో తెలుగు భాష దినోత్సవం



నవతెలంగాణ-గజ్వేల్

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల గజ్వేల్‌లో ఘనంగా తెలుగు శాఖ ఆధ్వర్యంలో తెలుగు భాష దినోత్సవం నిర్వహించడం జరిగింది. గిడుగు వెంకట రామమూర్తి పంతులు జయంతి సందర్భంగా తెలుగు శాఖాధ్యక్షులు సి.హెచ్. ఉమారాణి తెలుగు భాష ఔన్నత్యాన్ని, భాష గొప్పతనాన్ని, భాష అందాన్ని వివరించారు. అంతేకాకుండా విద్యార్థులతో స్పీచ్, పాటలు, డ్యాన్స్ కంపిటేషన్స్ నిర్వహించారు. జస్ట్ ఎమినిట్ ప్రోగ్రాంలో భాగంగా ఒక నిమిషం తెలుగు భాష మాట్లాడే విధంగా , అందులో విజేతలకు బహుమానాలు కూడా అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ కమల క్రిస్టియన మాట్లాడుతూ యువత తెలుగుభాష ఔన్నత్యాన్ని , విలువను కాపాడాలని, మాతృభాష లోనే అధికారికంగా ఇంకా మార్పులు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీలత, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ ఎం.లక్ష్మి అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.జయరాజ్, సీనియర్ అధ్యాపకులు ఇతర అధ్యాపకులు, అధిక సంఖ్యలో విద్యార్థినులు పాల్గొని ఆట, పాట, డ్యాన్సులతో ఘనంగా విజయవంతం చేశారు.

ఘనంగా హరికృష్ణ జన్మదిన వేడుకలు

నవ తెలంగాణ-సిద్దిపేట

కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ శ్రేణులు గురువారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, ఎన్ ఎస్ యుఐ నాయకుల ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించి, పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. భారీ కేకను కట్ చేసి, టపాసులు కాల్చి సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు భవిష్యత్తులో ఉద్యోగాలు సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలి

కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్

నవతెలంగాణ-దుబ్బాక రూరల్

పోతరెడ్డి పేట గ్రామానికి చెందిన 17 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చదివి ట్రిబుల్ ఐటిలో సీట్లు సాధించడం సంతోషకరమని, భవిష్యత్తులో ఉద్యోగాలు సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్, మాజీ ఉప సర్పంచ్ రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పేరుడి దయాకర్ రెడ్డి అన్నారు. గురువారం అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలోని పోతరెడ్డిపేట జెడ్పీహెచ్ ఎస్ స్కూల్లో ఇటీవల పదోతరగతి ఉత్తీర్ణులైన 17 మంది విద్యార్థులు ట్రిబుల్ ఐటిలో సీట్లు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పాఠశాల ప్రాంగణంలో హెచ్ఎం.వెంకటేశ్వర రెడ్డి, ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులతో కలిసి శాలువాతో సత్కరించి, విద్యార్థులను అభినందించారు. అనంతరం విద్యార్థులకు పారితోషకాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్యను అభ్యసించెందుకు అన్ని రకాల చర్యలు చేపట్టిందన్నారు. కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించి వారిలోని ప్రతిభను గుర్తిస్తుందన్నారు. విద్యార్థుల నైపుణ్యాన్ని గుర్తించడంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం కృషి ఎంతో ఉందన్నారు. గతంలో ఒకటి, రెండు, మూడు సీట్లు సాధించిన ఈ పాఠశాల విద్యార్థులు నేడు 17 సీట్లు రావడంతో సిద్దిపేట జిల్లాలో రికార్డులు సృష్టించారన్నారు. వచ్చే ఏడాది వరకు తమ గ్రామంలో 30 మంది విద్యార్థులు సీట్లు సాధించేందుకు పాఠశాల యాజమాన్యం కృషి చేయాలనీ, విద్యార్థులకు సౌకర్యాలు కల్పించడంలో గ్రామస్తులతో పాటు తాము ముందుటామన్నారు. కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఉన్నారు.

స్థానిక సంస్థ ఎన్నికల్లో బలం పెంచుకుంటాం

నవతెలంగాణ-గజ్వేల్

స్థానిక సంస్థల ఎన్నికల్లో బలం పెంచుకుంటామని బీజేపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దారం గురువా రెడ్డి, యెల్లు రాం రెడ్డి, మనోహర్ యాదవ్‌లు అన్నారు. గురువారం గజ్వేల్ పట్టణంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూజాతీయవాదాన్ని సిద్ధాంతంగా, దేశ రక్షణను లక్ష్యంగా భావించి ముందడుగు వేస్తున్న భారతీయ జనతా పార్టీ తలపెట్టిన 2024 సభ్యత్వ నమోదు మహాయజ్ఞంలో భాగస్వాములు కావలన్నారు. నమోదు కార్యక్రమంలో పాల్గొని భారతీయ జనతా పార్టీతోనే సాధ్యం అవినీతికి ఆస్కారం లేని పాలన, అభివృద్ధికి కొత్త నిర్వచనం ఇచ్చే బీజేపీకి మరింత బలాన్ని ఇచ్చేందుకు ప్రతి ఒక్కరి సంక్షేమం కోసం పని చేసే బీజేపీకి అండగా ఉండేందుకు సభ్యత్వాన్ని స్వీకరించి, పార్టీకి మద్దతుగా నిలవాలని పట్టణ ప్రజలను కోరుతున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు ఉప్పల మధుసూదన్,బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు పెద్యాల శ్రీనివాస్, బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి మంద వెంకట్, బీజేపీ పట్టణ ఉపాధ్యక్షులు నాయిని సందీప్, మాడ్గురి నరసింహా, వడ్డేపల్లి ప్రసాద్, చెప్యాల వెంకట్రెడ్డి, మైస విజయ్, కిష్టా గౌడ్, బీజేపీ నాయకులు నాగు ముదిరాజ్, బీజేపీ పట్టణ కార్యదర్శిలు కొన్నే రాజశేఖర్ రెడ్డి, చెన్నోజీ నీరజ, బీజేపీ పట్టణ కోశాధికారి హరికుమార్, మోర్చాల అధ్యక్షులు దువ్వాల రాజు యాదవ్, సంగేమ్ కరుణాకర్, గడ్డమీది ప్రశాంత్, మెతుకు కర్ణాకర్, బీజేపీ మహిళా పట్టణ ప్రధాన కార్యదర్శిలు వినోద, అఖిల, కిసాన్ మోర్చా పట్టణ ప్రధాన కార్యదర్శిలు తలారి రాజు, మల్లేష్ యాదవ్, బీజేపీ మహిళా పట్టణ ఉపాధ్యక్షురాలు మంతురి మమత, పాతూరి మమత, మణెమ్మ, పోలింగ్ బూత్ అధ్యక్షులు రామ కృష్ణ, కొమ్ము అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఎన్ఆర్ఐ ఆర్థిక సాయం

నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మండలం ముస్త్యాల గ్రామంలో ఇటీవల ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో బైర ఐలవ్వ మృతి చెందింది. విషయం తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ పెడుతల అమరేందర్ రెడ్డి గురువారం మృతురాలి కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి పరామర్శించారు. అనంతరం అమరేందర్ రెడ్డి సోదరుడు,గ్రామ తాజా మాజీ సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు పెడుతల ఎల్లారెడ్డి ద్వారా ఆ కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఎస్.జగన్ ,మీస రవితేజ, ఇ. రాజలింగం, డి.రాజ, కురుమ సంఘం నాయకులు బి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఫోన్‌తోనే భాజపా సభ్యత నమోదు

-బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు బైరి శంకర్

నవతెలంగాణ- సిద్ధిపేటరూరల్

భారతీయ జనతా పార్టీలో ప్రతి ఒక్కరూ సభ్యత నమోదు చేసుకోవాలని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు బైరి శంకర్ అన్నారు. గురువారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని పుల్లూరు గ్రామంలో మండల అధ్యక్షులు అన్నసారం సురేష్ గౌడ్ అధ్యక్షతన సభ్యత్వ నమోదు కార్యశాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు బైరి శంకర్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ పార్టీ సంస్థగత కార్యక్రమంలో భాగంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతీ బూత్ స్థాయిలో ప్రతీ కార్యకర్త పాల్గొనాలని పిలుపునిచారు. సభ్యత్వం నమోదు ఫోన్ ద్వారానే చేసుకోవచ్చని అన్నారు. 8800002024 ఫోన్ చేసి యాప్‌లో మీ వివరాలు తెలియజేయడం ద్వారా సభ్యత్వ నమోదు అయితుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నవీన్, మెడికల్ సెల్ జిల్లా కన్వీనర్ శ్రీనివాస్ రెడ్డి, కిసాన్ మోర్చా సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ భైతి తిరుపతి, మండల కార్యదర్శి నరేష్, మండల అధికార ప్రతినిధి ఏల్లం,యువ మోర్చా మండల అధ్యక్షుడు రాకేష్, బూత్ అధ్యక్షులు స్వామి, దేవరాజ్, ఎల్లం యువ మోర్చా నాయకులు, బూత్ స్థాయి కార్యకర్తలు తదితరుల పాల్గొన్నారు.

ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తానని ఎందుకు చేయలేదు..?

-మాజీ వైస్ ఎంపీపీ పోలీస్

నవతెలంగాణ-మిరుదొడ్డి

రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తానని ఎన్నికల ముందు సీఎం హామీ ఇచ్చి, నేడు రైతులకు కొర్రీలు పెట్టి రుణమాఫీ వర్తించకుండా చేస్తున్నారని మాజీ వైస్ ఎంపీపీ పోలీస్ రాజులు అన్నారు. మిరుదొడ్డి మండలం అల్వాల గ్రామంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్హులైన రైతులకు విడతల వారీగా రుణమాఫీ డబ్బులు ఖాతాలో జామ చేస్తానని చెబుతూ నేటికీ రుణమాఫీ చేయడంలో రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. రెండు లక్షల లోపు రుణాలు రాని రైతు కుటుంబ సభ్యులు అధికారులతో సెల్ఫీలు దిగితేనే రుణమాఫీ వస్తుందని చెప్పడం బాధాకరమన్నారు. కొంతమంది రైతు కుటుంబాలు బతుకుదెరువు కోసం విదేశాలకు వెళ్లడం జరిగిందని వారికి రుణమాఫీ ఏగొట్టే ప్రయత్నం రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రుణమాఫీ పై స్పష్టమైన హామీ ఇచ్చి అర్హులైన రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యుడు అహ్మద్, మాజీ ఉపసర్పంచ్ దిలీప్ రెడ్డి , ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వదించిన కత్తి కార్తీక గౌడ్

నవతెలంగాణ -రాయపోల్

దౌల్తాబాద్ మండల కేంద్రానికి చెందిన పాపగౌని నర్సాగౌడ్ కుమారుడు ప్రవీణ్ గౌడ్-శ్రావణి ల వివాహం సందర్భంగా వివాహ మహోత్సవానికి గురువారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ అల్వాల్ గ్రామ అధ్యక్షులు గుబ్బిప్పగారి ప్రసాద్, మాజీ మండల్ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ అహ్మద్, సీనియర్ నాయకులు కొత్త దేవి రెడ్డి, అంబటి భాను, ఆనగంటి నవీన్ పాల్గొన్నారు.

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

నవతెలంగాణ-టేక్మాల్

జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రమైన టేక్మాల్‌లో గురువారం 2కే రన్ నిర్వహించారు. యువకులు, విద్యార్థులు, పలువురు నాయకులు 2కే రన్‌లో పాల్గొన్నారు. టేక్మాల్ చౌరస్తా నుంచి ఉన్నత పాఠశాల వరకు 2కే రన్ కొనసాగింది. మండల పీఈటీల ఆధ్వర్యంలో కొనసాగిన టేక్మాల్ చౌరస్తా నుంచి టేక్మాల్ ఉన్నత పాఠశాల వరకు జరిగిన ఈ కార్యక్రమంలో విజేతలుగా నిలిచిన వారికి ప్రెస్ క్లబ్ బహుమతులను అందజేసింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విద్యార్థులు నిత్యం మైదానంలో సమయం కేటాయించాలని, క్రీడల వల్ల శారీరక ధృఢత్వం పెంపొందుతుందన్నారు. అలాగే ఆరోగ్యానికి దోహదం చేస్తుందన్నారు. జర్నలిస్టులు సమస్యలపై వార్తలు రాయడంతోపాటు సామాజిక సేవా కార్యక్రమాలను చేయడం అభినందనీయమన్నారు. టేక్మాల్ శాఖ జర్నలిస్టులు విద్యార్థులు, పాఠశాలల శ్రేయస్సుకు చేయూత అందించడం సంతోషకరమైన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో టేక్మాల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బోయిని యాదయ్య, జిల్లా సంయుక్త కార్యదర్శి ఆనంద్ కుమార్, సీనియర్ జర్నలిస్ట్ బాగయ్య, వెంకటేష్, పీఈటీలు మధు, నర్సింలు, నాయకులు వీరప్ప, రవి, నర్సింలు, తదిరులు ఉన్నారు.